# విశ్వవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 295 అమలాపురం ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ గురువారం 13 జూన్ 2024 పేజీలు : 12 వెల : 2/-











# నారా చంద్రబాబునాయుడు అను నేను

## నాలుగోసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం

## కూటమి వర్గాల్లో వెల్లివిరిసిన ఆనందోత్సాహాలు

భావోద్వేగభరిత వాతావరణం నడుమ కొత్త సర్కారు కొలువు తీరింది. ఎల్లెడలా ఉల్లాసం... ఉత్సాహం... 'నారా చంద్రబాబునాయుడు అనే నేను...' అనే మాటతో సంబరం అంబరాన్నంటింది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు... జనసేన అధిపతి కొణిదెల పవన్ కల్యాణ్ సహా 24 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం




- మంత్రిగా జనసేనాధిపతి పవన్ కల్యాణ్ ప్రమాణం
- లోకేశ్, అచ్చెన్నాయుడు సహా 24 మంది మంత్రులు
- వేదికపై ప్రధాని మోదీ, హెూం మంత్రి అమిత్ షా
- చంద్రబాబు, పవన్‌కు మోదీ ప్రత్యేక అభినందనలు
- ప్రత్యేక ఆకర్షణగా చిరంజీవి, రజనీకాంత్, బాలకృష్ణ
- భారీగా తరలి వచ్చిన ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు
- హెూరెత్తిన హర్షధ్వానాలు

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. ఆయన చేత గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రమాణస్వీకారం చేయించారు. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి 164 స్థానాలు గెలుచుకుని అఖండ విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో చంద్రబాబును తమ శాసనసభ పక్షా నేతగా ఎన్డీయే సభ్యులు ఎన్నుకున్నారు. ఈ మేరకు గవర్నర్ ను కలిసి ప్రతిని సమర్పించారు. గవర్నర్ ఆయనను ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయాలని కోరారు. చంద్రబాబు తెలుగులో ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా నారా, నందమూరి కుటుంబాలు భావోద్వేగానికి గురయ్యారు. దివంగత ఎన్టీఆర్ కుమారుడు నందమూరి రామకృష్ణ భావోద్వేగంతో కన్నీరుపెట్టారు. చంద్రబాబు సోదరుడు రామ్మూర్తి నాయుడు కుమారుడు నారా రోహిత్, చంద్రబాబు కోడలు బ్రాహ్మణి, మనుమడు దేవాన్ష్, దివంగత నందమూరి హరికృష్ణ కుమార్తె సుహాసిని తదితరులు ఆనందంతో చప్పట్లు కొట్టారు. ఇక చంద్రబాబు ప్రమాణస్వీకారం సందర్భంగా అశే ష సంఖ్యలో హాజరైన సభా ప్రాంగణం దద్దరిల్లిపోయింది. ముఖ్యంగా టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలతోపాటు ఈ కార్యక్రమానికి హాజరైన అమరావతి రైతులు, వైసీపీ నేతల బాధిత 104 కుటుంబాలు ఆనందంతో కేరింతలు కొట్టారు. 'నారా చంద్రబాబు అనే నేను' అని చంద్రబాబు పలకడం ప్రారంభించగానే ఈ క్షణం కోసమే ఎదురుచూస్తున్నట్టు సభా ప్రాంగణం మొత్తం దద్దరిల్లిపోయింది. జై బాబు.. జైజై చంద్రబాబు, బాబు ఈజ్ బ్యాక్ మిగతా 2లో

### చెల్లిపై బాలయ్య అనురాగం!



ప్రమాణస్వీకార కార్యక్రమంలో అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. చంద్రబాబు సతీమణి భువనేశ్వరి వేదికపై కూర్చుని ఉన్నారు. ఈ క్రమంలో ఆమె వెనుకగా వచ్చిన ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తన మిగతా 2లో

ఓవైపు మెగాస్టార్.. మరోవైపు పవర్ స్టార్..

### నట్టనడుమ ప్రధాని!



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత చంద్రబాబు నాలుగోసారి ప్రమాణస్వీకారం చేశారు. ఆయన చేత గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ప్రమాణస్వీకారం కార్యక్రమం పూర్తయిన సందర్భంగా అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. ముఖ్యమంత్రి, మంత్రులు ప్రమాణాలు ముగియగానే ప్రధాని నరేంద్ర మోదీ వేదికపై ఉన్న అతిరథ, మహారథులందరినీ పేరు పేరునా పలకరించారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీయే కూటమికి ఘనవిజయం చేకూర్చిపెట్టిన పవన్ కళ్యాణ్ ను ప్రధాని మోదీ ఆప్యాయంగా పలకరించారు. పవన్ తో ప్రత్యేకంగా మిగతా 2లో

ఢిల్లీలో 15 మ్యూజియంలకు

## బాంబు బెదిరింపులు



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** దేశ రాజధాని ఢిల్లీలో బాంబు బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. దేశంలో పలు విమానాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, కార్యాలయాలు, రాజకీయ నేతలకు వరుస బాంబు బెదిరింపులు వస్తున్న విషయం తెలిసిందే. అయితే తాజాగా ఢిల్లీలోని సుమారు 15 మ్యూజియంలకు ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. ఇటీవల కొన్ని రోజుల క్రితం ఒక 13 ఏళ్ల కుర్రాడు టోరంటో విమానంలో బాంబు పెట్టినట్లు ఢిల్లీ విమానాశ్రయా నికి కాల్ మిగతా 2లో

## తమిళి సైకి అమిత్ షా వార్నింగ్ ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** హెూంమంత్రి అమిత్ షా, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతుండగా వేదిక మీద ఉన్న అందరికీ నమస్కరిస్తూ తమిళిసై ముందుకు వెళ్తున్నారు. వెంటనే తమిళిసైని వెనక్కు పిలిచిన అమిత్ షా నిమిషం పాటు మాట్లాడారు. ఏపీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు 24 మంది మంత్రులతో ప్రమాణ స్వీకారం చేస్తున్న వేళ అదే వేదిక మీద ఒక అనూహ్య సంఘటన చోటు చేసుకుంది. గన్నవరం సమీపంలో జరిగిన ఈ ప్రమాణ మిగతా 2లో

## అరుణాచల్‌ప్రదేశ్ సీఎంగా పెమా ఖండూ హ్యాట్రిక్

**ఈటానగర్:** అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రిగా వరుసగా మూడోసారి బాధ్యతలు చేపట్ట నున్నారు పెమా ఖండూ. ఈ మేరకు బుధవారం జరిగిన బీజేపీ శాసనసభా పక్ష సమావేశంలో పెమా ఖండూను తమ నేతగా మరోసారి ఎన్నుకున్నారు ఎమ్మెల్యేలు. ఈ భేటీకి కేంద్ర పర్యవేక్షకులుగా రవిశంకర్ ప్రసాద్?, తరుణ్ ఛుగ్‌హాజరయ్యారు. కాగా, గురువారం పెమా ఖండూ అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రిగా మూడోసారి మిగతా 2లో



ఆ జిల్లాలకు

## భారీ వర్ష సూచన..!



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్** తెలంగాణలో రుతుపవనాలు వ్యాపించాయి. దీంతో గురు, శుక్రవారాలు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. రుతుపవనాల కాలం మొదలైందని వాతావరణ శాఖ ప్రకటించింది. పులు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఛాన్స్ ఉందని పేర్కొంది. జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ, కుమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, మహబూబ్ నగర్ జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. రుతుపవన ఆరంభ కాలం కాబట్టి వర్షానికి ముందు, వర్షం కురిసే సమయంలో ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులు వస్తాయని మిగతా 2లో



## కువైట్ అగ్ని ప్రమాదంపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** కువైట్‌లో బుధవారం జరిగిన అగ్నిప్రమాదంలో 49 మంది మృతి చెందడం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాద ఘటనలో బాధితులైన భారతీయు లకు అండగా ఉంటామని ప్రధాని మోడీ హామీ ఇచ్చారు. మర ణించిన వారి కుటుంబాలకు, గాయపడినవారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. బుధవారం సాయంత్రం ప్రధాని మోడీ నివాసంలో కువైట్‌లో పరిస్థితిని సమీక్షించేందుకు ఉన్నత స్థాయి సమావేశం కూడా జరిగింది. ఈ క్రమంలో కువైట్‌లో జరిగిన అగ్నిప్రమాదంపై ప్రధాని మోడీ తక్షణ చర్యలకు సిద్ధమయ్యారు. సహాయక చర్యలను పర్యవేక్షిం చేందుకు తక్షణమే కువైట్ వెళ్లాలని కేంద్ర మిగతా 2లో

# ఎడిటర్ వాయిస్

## ఉపాధి కల్పన!

యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే దేశం ఎదుర్కునే అతి పెద్ద సవాల్ అని రాయిటర్స్ సంస్థ నిర్వహించిన సర్వేలో పాల్గొన్న పలువురు ఆర్థిక వేత్తలు కొద్దిరోజుల క్రితం అభిప్రాయపడ్డారు. ఆ సంస్థ సంప్రదించిన ఆర్థిక నిపుణుల్లో 60 శాతం మంది నిరుద్యోగ రక్కసి దేశాన్ని పీల్చి పిప్పి చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. 30 శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లో వినియోగం పెరగకపోవడం, ఆరు శాతం మంది పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నాలుగు శాతం మంది పేదరికాన్ని ప్రధాన సమస్యలుగా పేర్కొన్నారు. దశాబ్దకాలం పాటు అనుసరించిన ఉపాధి రహిత అభివృద్ధి విధానాల వల్ల నిరుద్యోగం విపరీతంగా పెరిగిందని, ఫ్యాక్టరీలలో పూర్తికాలం పని ఉండని పరిస్థితి నెలకొందని, దీంతో అభివృద్ధిలో శ్రామిక శక్తి రేటు గణనీయంగా పడిపోతోందని ప్రసిద్ధ ఆర్థికవేత్త కునాల్ కుందు అభిప్రాయపడ్డారు. పనిచేసే వారికి కూడా పాక్షిక ఉద్యోగ-ఉపాధి పరిస్థితులు దేశవ్యాప్తంగా పెరుగుతున్నాయని, ఫలితంగా వ్యక్తుల ఆదాయం గణనీయంగా తగ్గుతోందని, దీని ప్రభావం సరుకుల డిమాండ్ మీద పడుతోందని కూడా ఆయన విశ్లేషించారు. ప్రపంచబ్యాంకు మాజీ ఆర్థిక సలహాదారు డాక్టర్ కౌశిక్ బసు ప్రపంచంలోనే అత్యధికంగా భారతదేశంలోని యువతలో నిరుద్యోగం పెరుగుతోందని గత నెలాఖరులో పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సిఎంఐఇ) గణాంకాలను ఉదహరిస్తూ ఆయన ట్వీట్ చేశారు. 'నినాదాల వెనుక దాక్కోవడం మానేయాలి. రాజకీయాలను పక్కనపెట్టాలి. తక్షణం దిద్దుబాటు చర్యలు చేపట్టాలి.' అని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న నిరుద్యోగ తీవ్రతకు కొన్ని ఉదాహరణలు మాత్రమే! నిజానికి దేశంలో ఉద్యోగ, ఉపాధి వనరులకు కొదవేం లేదు. గత ఏడాది పార్లమెంటుకు ఇచ్చిన రాత పూర్వక సమాధానంలో మార్చి 2021 నాటికి దేశ వ్యాప్తంగా 9.79 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లోనే ఈ ఖాళీలున్నాయని, ఒక్క రైల్వేలోనే 2.93 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉందని తెలిపింది. ఇవి కాక, వివిధ రాష్ట్రాల్లో భర్తీ చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగాలూ లక్షల సంఖ్యలోనే ఉన్నాయి. ప్రైవేటు రంగం సృష్టించే ఉద్యోగ, ఉపాధి అవకాశాలూ తక్కువేం కాదు. అన్నీ ఉన్నాశౌ% అల్లుడి నోట్లో శని అన్నట్లు ఈ దుస్థితి దేనికంటే ప్రభుత్వాలు అనుసరించే విధానాలే కారణమని సమాధానం!

అంతర్జాతీయ పెట్టుబడి, దానికి మిత్రులైన దేశీయ కార్పొరేట్-ద్రవ్య పెట్టుబడి ముఠా విధించే షరతుల కారణంగా రూపొందించుకునే ఈ విధానాల చట్రం నుండి బయటకు రావడం ద్వారా నిరుద్యోగ సమస్యను ఎలా పరిష్కరించవచ్చో ప్రఖ్యాత ఆర్థిక వేత్త ప్రభాత్ పట్నాయక్ సోదాహరణంగా వివరించారు. 'ప్రభుత్వ వ్యయాన్ని గణనీయంగా పెంచడం ద్వారా నిరుద్యోగాన్ని తగ్గించాలి. వ్యయానికి కావాల్సిన వనరులను సమకూర్చుకోవడం కోసం సంపద పన్ను, వారసత్వ పన్నును విధించాలి. దీనివల్ల ఉద్యోగాలు పెరగడంతో పాటు, సమాజంలో అసమానతలను తగ్గించవచ్చు' అని ఆయన వివరించారు. విద్య, వైద్య రంగాల్లో ఉన్న ఖాళీలను ముందు భర్తీ చేయాలని, ఈ రంగాల్లో అదనపు పోస్టులను మంజూరు చేయాలని ఆయన సూచించారు. ఈ చర్యలతో పాటు ఉపాధి హామీ చట్టం కింద పనులను పరిమితులు ఎత్తివేయాలని, గ్రామాల్లో అడిగిన వారందరికీ పని చూపించాలని, పట్టణాల్లో కూడా దాన్ని అమలు చేయాలని సూచించారు. తద్వారా వినిమయ సరకులకు డిమాండ్ పెరుగుతుందని, ఫలితంగా ఉత్పత్తి సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవడంతో పాటు, అదనపు ఉత్పత్తి కోసం పరిశ్రమలను ఏర్పాటు చేయాల్సి వస్తుందని, ఇది మళ్లీ ఉద్యోగ, ఉపాధి అవకాశాల పెంపునకు దారి తీస్తుందని ప్రభాత్ పట్నాయక్ వివరించారు. ఆయనే కాదు, 2030 నాటికి ప్రైవేటు రంగంలో 10 కోట్ల ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉందని 'పిహెచ్‌డి చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండిస్ట్రీ' తాజాగా ప్రభుత్వానికి సూచించింది. పార్లమెం టులో బిజెపి బలం గణనీయంగా తగ్గడం వెనుక నిరుద్యోగుల ఆగ్రహం కూడా ఒక కారణం. పాలక పెద్దలు దీనిని గమనించి అయినా ఉపాధి కల్పన పట్ల శ్రద్ధ వహిస్తారో లేదో త్వరలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో తేలనుంది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## చంద్రబాబు అను నేను

వంటి నినాదాలు మిన్నంటాయి. చంద్రబాబు ప్రమాణస్వీకారాన్ని అక్కడకు హాజరైనవారు తమ మొబైల్ ఫోన్లతో బంధించడం కనిపించింది. చంద్రబాబు ప్రమాణస్వీకారం చేశాక ప్రధాని నరేంద్ర మోదీకి, గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులకు నమస్కరించారు. కాగా చంద్రబాబు తొలిసారి 1995 సెప్టెంబర్ 1 ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. ఆ తర్వాత 1999 ఎన్నికల్లో మరోసారి విజయం సాధించారు. 1995 నుంచి 2004 మే వరకు వరుసగా 9 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా ఉన్నారు. మళ్లీ పదేళ్ల విరామం తర్వాత 2014లో విభజిత ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2019 ఎన్నికల్లో టీడీపీ ఒంటరిగా ఎన్నికలకు వెళ్లి చిత్తుగా ఓడిపోయింది. 23 స్థానాలకే పరిమితమైంది. చంద్రబాబును జగన్ ప్రభుత్వం జైలుపాలు చేసింది. అయినప్పటికీ కుంగిపోకుండా తన పార్టీని ఎన్నికలకు సమాయత్తం చేశారు. జనసేనాని పవన్ కళ్యాణ్ అండతో మరోసారి ఎన్నికల్లో విజయదుందుభి మోగించారు. నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు.

**పవన్ ప్రమాణస్వీకారం :** అనేక ఊహాగానాల నడుమ ఎట్టకేలకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేయించారు. అనేక ఊహాగానాల నడుమ ఎట్టకేలకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేయించారు. ఆయన ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని తెలుస్తోంది. పవన్ తో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేయించారు. పవన్ తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు. భారీ ఎత్తున తరలివచ్చిన టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, అభిమానుల కేరింతల మధ్య పవన్ ఎక్కడా తొట్రుపాటు లేకుండా ప్రమాణం చేశారు. ఆ తర్వాత వేదికపై ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ, గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులు, ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులకు నమస్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ.. పవన్ ను భుజం తట్టి అభినందించారు. అలాగే చంద్రబాబు సైతం పవన్ కు అభినందనలు తెలిపారు. కొద్ది క్షణాల పాటు వారిద్దరు ముచ్చటించుకున్నారు. ఆ తర్వాత పవన్ వేదికపై ఉన్న రాజకీయ ప్రముఖులు.. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్ర మంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ, జేపీ నడ్డా, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, సూపర్ స్టార్ రజినీకాంత్ దంపతులు, ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, ఎంపీ సీఎం రమేశ్ లకు వరుసగా నమస్కరించారు.

**అన్నింటిలో కంటే హైలెట్..** రాష్ట్ర ప్రభుత్వ విశిష్ట అతిథిగా ప్రమాణస్వీకారం కార్యక్రమానికి వచ్చిన తన సోదరుడు, మెగాస్టార్ చిరంజీవి కాళ్లకు నమస్కరించిన పవన్ ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ ను చిరంజీవి ఆప్యాయంగా హత్తుకున్నారు. అటు పవన్, ఇటు చిరంజీవి ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. పవన్ ప్రమాణస్వీకారం చేసేటప్పుడు సైతం ఆయనను చూయిస్తూ రజినీకాంత్ కు చిరంజీవి సంతోషంతో ఏదో చెప్పడం కనిపించింది. ఇక మంత్రిగా ప్రమాణస్వీకారం చేశాక వేదికపై ఉన్న వారికి పవన్ నమస్కరిస్తున్న క్రమంలో వేదికపై ఉన్న జాతీయ ప్రముఖులు.. పవన్ కళ్యాణ్ ను చూడటానికి ఒకింత ఆసక్తిని ప్రదర్శించారు. ఇటీవల ఎన్డీయే పక్ష నేతల సమావేశంలో ఢిల్లీలో ప్రధాని మోదీ.. పవన్ పై ప్రశంసల వర్షం కురిపించిన సంగతి తెలిసిందే. పవన్ కాదు.. తుఫాన్ అంటూ అభినందనల జల్లు కురిపించారు. ఈ నేపథ్యంలో పవన్ తమకు నమస్కరించడానికి వచ్చినప్పుడు వేదికపై ఉన్నవారంతా లేచినిలబడటం విశేషం. కాగా ఇటీవల ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 70 వేలకు పైగా మెజార్టీతో ఘన విజయం సాధించారు. పిఠాపురం నియోజకవర్గ చరిత్రలోనే అత్యధిక మెజార్టీ సాధించిన వ్యక్తిగా రికార్డు సృష్టించారు.

**చంద్రబాబు మోదీని పట్టుకుని ఎందుకు ఏడ్చారు ?**

టీడీపీ అధినేత సాధారణంగా తమ ఎమోషన్స్ ని ఎక్కడా బయటపడనీయరు. అంత కంట్రోల్ గా ఆయన ఉంటారు. అలాంటి చంద్రబాబు సీఎం గా నాలుగవ సారి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా తన ఎమోషన్స్ ని దోచుకోలేక పోయారు. ఆయనకు మోదీ పుషగుచ్ఛం ఇచ్చి అభినందించిన వెంటనే బాబు మోదీని ఆలింగం చేసుకుని పూర్తిగా భావోద్వేగానికి గురి అయ్యారు. ఆ సమయంలో మోదీ కూడా బాబు భుజం తడుతూ వచ్చారు. అసలు ఏమి జరిగింది బాబు ఎందుకు ఈ విధంగా భావోద్వేగానికి గురి అయ్యారు అన్నది ఇక్కడ చర్చగా ఉంది. మోదీ మనస్ఫూర్తిగా బాబుకు ఈసారి ఎన్నికల్లో మద్దతు ఇచ్చారు. ఏది అనుకుంటే అదే సాగింది. ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతోనే జగన్ ప్రభుత్వం పూర్తిగా అచేతనం అయిపోయింది. సాధారణంగా జరిగే పాలనా వ్యవహారాలు కూడా జరగలేదు. మెల్లగా మొత్తం ప్రభుత్వాన్ని తన కంట్రోల్ లోకి బాబు తెచ్చుకున్నారు. ఆ మీదట వ్యవస్థల మీద పట్టు సాధించారు. పోలింగ్ వేళకు బాబే సీఎం అన్నట్లుగా అంతా కను సైగ చేస్తే జరిగిపోయింది. అదే టైం లో అధికార వైసీపీకి ఇదేమీ అర్థం కాక చేష్టలుడిగి చూస్తూండిపోయింది. నిజంగా బాబు ఇంతలా చేయగలిగారు అంటే దాని వెనక మోదీ మద్దతు పూర్తిగా ఉండడమే. మొదట ఇష్టం లేని పెళ్ళి అన్నట్లుగా కూటమి లోకి అడుగుపెట్టిన బీజేపీ ఆ తరువాత మాత్రం పూర్తిగా బాబు వైపే ఉంది. ఆరు నూరు అయినా బాబుని సీఎం చేయాలని బీజేపీ పెద్దలు నిర్ణయించారు. మోడీ అయితే ఏకంగా మూడు బహిరంగ సభలతో పాటు ఒక రోడ్ షోలో పాల్గొని టీడీపీ కూటమికి మంచి బలాన్ని ఇచ్చారు. అంతే కాదు ఏపీలో ఎన్డీయే సర్కార్ మంచి మెజారిటీతో గెలుస్తుంది అని ఒకటికి పదిసార్లు చెప్పారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ఏపీ గురించి కూడా మోడీ అలా ప్రచారం చేస్తూ వచ్చారు. అది న్యూట్రల్ ఓటర్లలో గొప్పగా పనిచేసింది. మొత్తానికి బాబుకు అన్ని ఆయుధాలు సమకూర్చి ఆయనను విజేత చేయడంలో మోడీ పోషించిన పాత్ర అపూర్వం అని చెప్పాలి. గతంలో ఇద్దరి మధ్య రాజకీయ రచ్చ సాగినా ఆ విభేదాలు అన్నీ మరచిపోయి మోడీ బాబుకు ఫుల్ ఫ్రీడమ్ ఇస్తూ కేంద్రంలోని తన అధికారాన్ని కూడా అందుకు ఉపయోగించారు అని అంటారు. దీంతోనే బాబుకు ఈసారి ఎన్నికలు చాలా ఈజీ అయ్యాయి. ఇక మోడీ కూటమికి అతి పెద్ద బలం అయ్యారు. ఒక దశలో డీమోరలైజ్ అయి ఎన్నికలను ఎలా ఎదుర్కోంటామని డౌట్ లో పడిన బాబుకి కొండంత బాసటగా నిలిచారు మోడీ. మరో వైపు చూస్తే పవన్ బీజేపీకి టీడీపీకి మధ్య పొత్తును కుదిర్చారు. పవన్ మాటకు మోడీ ఓకే అని టీడీపీతో చేతులు కలిపారు. ఇలా మోడీ అన్ని విధాలుగా సహకరించిన వైనాన్ని గుర్తు చేసుకుంటూ బాబు ఎమోషన్ అయ్యాయరని అందుకే కళ్ళ వెంట నీళ్ళు వచ్చాయని అంటున్నారు. బాబు మోడీ ఇద్దరూ సమ వయస్కులే. ఇద్దరూ రాజకీయంగా ఢక్కా మెక్కీలు తిన్న వారే. బాబు అయితే మోడీ కంటే సీనియర్. అయినా ఈ ఇద్దరి నేతల మధ్య ఇంతలా అనుబంధం పెరగడం మాత్రం కేవలం ఈ ఎన్నికల్లోనే సాగింది. 2014లో మోడీ పొత్తు పెట్టుకున్నా ఈ తరహా సన్నివేశాలు కనిపించలేదు. బాబు గురించి మోడీ అన్నీ తెలుసుకుని ఆయనను అర్థం చేసుకున్నారు అనుకోవాలా లేక మోడీ గురించి బాబు అర్థం చేసుకున్నారు అనుకోవాలా లేక రాజకీయ బంధంగానే ఇది ఉంటుందని అనుకోవాలా తెలియదు కానీ మోడీ బాబు ప్రస్తుతానికి అయితే అన్నదమ్ములుగానే ఉంటున్నారు. ఇది బాబు ప్రమాణ స్వీకార వేళ ఇద్దరి అభిమానంతో బయటపడడం ఆలింగనంగా మారడంతో బాబు మోడీ మైత్రి మీద బాబు ఎమోషన్ మీద పెద్ద ఎత్తున చర్చ అయితే సాగుతోంది.

**కిక్కిరిసిన కేసరపల్లి.. ఎటు చూసినా కిలో మీటర్ల రద్దీ! :**

కృష్ణా జిల్లా గన్నవరం పరిధిలోని కేసరపల్లి ఐటీ పార్కు వద్ద ఉదయం 11:27 గంటలకు చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా చూసేందుకు తెలుగు తమ్ముళ్లు ఉదయం 6 గంటలకే అక్కడికి చేరుకోవడంతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. రాష్ట్ర నలుమూలల నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు తరలిరావడంతో రహదారులన్నీ జనసంద్రంగా మారాయి. పలుచోట్ల భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ముఖ్యంగా విజయవాడ-కలకత్తా రహదారిలో ఎటు చూసినా జనాలే కనిపించారు. ద్విచక్ర వాహనాలపై వచ్చేవారు.. నడుస్తూ వచ్చేవారు.. ఇలా లక్షల సంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు. దీంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో ఎక్కువ మంది ప్రాంగణానికి చేరుకునేందుకు ఇబ్బంది పడ్డారు. ఇదే సమయంలో చాలా మంది ఉన్నచోటే ఉండి.. పోయారు. మరోవైపు.. ప్రాంగణానికి చేరుకున్నవారితోనూ పెద్ద ఎత్తున రద్దీ ఏర్పడింది. ఈ రద్దీలో చాలా మంది కీలక నాయకులు కూడా చిక్కుకుపోయారు. ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామం నుంచి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ప్రమాణ స్వీకా రానికి బయలుదేరిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు గన్నవరం జంక్షన్ వద్ద ట్రాఫిక్లో చిక్కుకు న్నారు. సుమారు 20 నిమిషాల పాటు ఆయన అక్కడే ఉండిపోయారు.

## బాబు ప్రమాణస్వీకారం సందర్భంగా కూటమి సంబరాలు





**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సీఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారం చేసి న సందర్భంగా బుధవారం మండలంలో వివిధ గ్రామాల్లో కూటమి నేతలు సంబరాలు జరుపుకున్నారు. రాయవరంలో టీడీపీ నాయకుడు వుండవిల్లి రాంబాబు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని పూలతో అలంకరించారు. ఎమ్మెల్యే వేగుళ్ల సోదరుడు కుమారుడు వేగుళ్ల అజయ్ బాబు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ విగ్రహం సమీ పంలో ఎస్ఈడీ స్క్రీన్ ఏర్పాటుచేసి చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని వీక్షించారు. బాణసంచాకాల్చి సంబరాలు జరుపుకున్నారు. గారడీ నృత్యాలు ప్ర త్యే క ఆ క ర్ష ణ గా నిలిచా యి, లొల్లలో టీడీపీ నా య కు లు ఎ న్టీ ఆ ర్ వి గ్ర హా ని కి నివాళులర్పించారు. సోమేశ్వరంలో టీడీపీ అమలాపురం పార్లమెంట్ ఉపాధ్యక్షుడు వైఆర్కే పరమహంస ఆధ్వర్యంలో స్వీట్స్ పం చారు. చంద్రబాబు అధికారం చేపట్టడంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో నడుస్తుందని 12 గ్రామాల్లో ప్రజలు సంతోషం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో వుండవిల్లి రాంబాబు, శివరామ కృష్ణ, వెలుగుబంట్ల గోపీకృష్ణ, ఇదుగుమిల్లి అరుణ్ కుమార్, నేతల సురేష్, బర్ల రాజు, కేతా శ్రీను, చల్లా సత్యనారాయణ, జనసేన నేత దేవిశెట్టి చిన్నిలొల్ల ఎంపీటీసీ వైట్ల సతీష్, ఆయ గ్రామాల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెల్లిపై బాలయ్య అనురాగం!

సోదరి భువనేశ్వరి భుజం తట్టి అభినందించారు. ఆమె భావోద్వేగానికి గురి కావడంతో ఆప్యాయంగా ఆమె భుజంపై చేయి వేశారు. తలపై చేయి వేసి దీవెనలు అందించారు. అంతేకాకుండా తన చెల్లి భువనేశ్వరి నుదిటిని బాలయ్య ఆప్యాయంగా ముద్దాడారు. భువనేశ్వరి.. బాలకృష్ణకు స్వయానా సొంత చెల్లెలు అనే విషయం తెలిసిందే. బాలయ్య తన పెద్ద కుమార్తె నారా బ్రాహ్మణిని తన మేనల్లుడు, చంద్రబాబు, భువనేశ్వరిల కుమారుడైన నారా లోకేశ్ కు ఇచ్చి వివాహం జరిపించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తన చెల్లెలు భువనేశ్వరిని బాలయ్య ముద్దాడటం అక్కడ ఉన్న నందమూరి, నారా కుటుంబాలను భావోద్వేగానికి గురి చేసింది. భువనేశ్వరి కళ్లల్లో నీళ్లు సుడులు తిరిగాయి. తన అన్న బాలయ్య భుజం తట్టి.. ఆప్యాయంగా తన తలపై చేయి వేసి దీవించగానే భువనేశ్వరి సంతోషంతో చిరునవ్వులు చిందించారు. ఈ దృశ్యాన్ని చిత్రీకరించడానికి కెమెరామెన్లు, ఫొటోగ్రాఫర్లు పోటీలు పడ్డారు. నారా, నందమూరి కుటుంబాల అభిమానులు కేరింతలు కొట్టారు. గతంలో భువనేశ్వరిని అవమానిస్తూ వైసీపీ నేతలు వ్యాఖ్యలు చేసినప్పుడు నందమూరి కుటుంబమంతా ఆమెకు అండగా నిలబడింది. ముఖ్యంగా బాలయ్య వైసీపీ నేతలకు హెచ్చరికలు జారీ చేశారు.

## నట్టనడుమ ప్రధాని!

మాట్లాడిన ఆయన ఏదో అడగడం కనిపించింది. ఇందుకు పవన్.. తన సోదరుడు, మెగాస్టార్ చిరంజీవి కూర్చున్న వైపు చూపిస్తూ మోదీతో మాట్లాడారు. అంతేకాకుండా చిరంజీవిని పిలవడానికి పవన్ ముందుకు కదిలారు. మోదీని అక్కడే ఉండాలని.. తన సోదరుడిని పిలుస్తానని పవన్ చెప్పగా.. మోదీ సైతం చిరంజీవి ఉన్నవైపు రావడం విశేషం. పవన్ కళ్యాణ్.. చిరంజీవిని పిలిచి మోదీ వైపునకు తీసుకువెళ్లే ప్రయత్నంలో ఉండగానే మోదీ స్వయంగా వీరిద్దరు ఉన్నచోటకు వచ్చేశారు. అంతేకాకుండా మెగాస్టార్ చిరంజీవిని ప్రధాని మోదీ ఆప్యాయంగా పలకరించారు. ఆయన భుజంపై తట్టి అభినందించారు. అటు చిరంజీవి, ఇటు పవన్ కళ్యాణ్ ఇద్దరి చేతులను తన చేతుల్లోకి తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ.. పవన్ వైపు చూపిస్తూ చిరంజీవితో ఏదో చెప్పడం కనిపించింది. అందుకు పవన్ కళ్యాణ్ నమస్కారం చేయగా.. చిరంజీవి భావోద్వేగంతో తన సోదరుడు పవన్ కళ్యాణ్ బుగ్గలను ఆప్యాయంగా చేతితో తడిమారు. చిరంజీవి, పవన్ కళ్యాణ్ లను తనకు చెరోవైపు నుంచో పెట్టుకున్న ప్రధాని నరేంద్ర మోదీ ఇద్దరి చేతులను తన చేతుల్లోకి తీసుకుని.. ముగ్గురూ చేతులు పైకిపెట్టి ప్రజలకు అభివాదం చేశారు. ఈ సందర్భంగా జై మెగాస్టార్.. జై పవర్ స్టార్ నినాదాలు మిన్నంటాయి. చిరంజీవి భావోద్వేగానికి, సంతోషానికి గురయ్యారు. ఈ దృశ్యాన్ని కింద ఉండి వీక్షిస్తున్న మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సైతం భావోద్వేగానికి గురయ్యారు. ఆయన కళ్లద్దాలు పెట్టుకున్నా కళ్లల్లో తడి కనిపించింది. ఓవైపు ఆనందం, మరోవైపు భావోద్వేగం చుట్టుముడుతుండగా రామ్ చరణ్ ఆ దృశ్యం చూసి పరవశానికి గురయ్యారు. ఇక కెమెరామెన్లు, ఫొటోగ్రాఫర్లు ఈ దృశ్యాలను బంధించడానికి పోటీలు పడ్డారు.

## బాంబు బెదిరింపులు

చేశాడు. మే నెలలో ఢిల్లీలోని నాలుగు ఆసుపత్రులకు బాంబు బెదిరింపు కాల్స్ వచ్చాయి. రాజధాని ప్రాంతంలోని రైల్వే మ్యూజియం సహా మొత్తం 10 నుంచి 15 మ్యూజియంలకు కొందరు వ్యక్తులు బాంబు బెదిరింపు మెయిల్స్ పంపారు. దీంతో వెంటనే అప్రమత్తమైన ఢిల్లీ పోలీసులు రంగంలోకి దిగి ఆయా మ్యూజియంల వద్ద తనిఖీలు చేపట్టారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువూ, పేలుడు పదార్థాలు కనిపించలేదు.

## అమిత్ షా వార్నింగ్ ?

స్వీకారానికి ప్రధాని నరేంద్రమోదీతో పాటు హోంమంత్రి అమిత్ షా, ఆరోగ్య మంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హాజరయ్యారు. దీనికి తెలంగాణ మాజీ గవర్నర్, ఇటీవల లోక్ సభ ఎన్నికలలో తమిళనాడులో చెన్నై సౌత్ లోక్ సభ స్థానం నుండి పోటీ చేసి ఓడిపోయిన తమిళ్ సై కూడా హాజరయ్యారు. హోంమంత్రి అమిత్ షా, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతుండగా వేదిక మీద ఉన్న అందరికీ నమస్కరిస్తూ తమిళిసై ముందుకు వెళ్తున్నారు. వెంటనే తమిళిసైని వెనక్కు పిలిచిన అమిత్ షా నిమిషం పాటు మాట్లాడారు. ఈ సంధర్భంగా తమిళిసై పలుమార్లు ఏదో వివరించే ప్రయత్నం చేసినా అమిత్ షా వేలుతో హెచ్చరించడం కనిపించింది.

## పెమా ఖండూ హ్యాట్రిక్

ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 46 స్థానాల్లో విజయం సాధించింది. నేనషల్?పీపుల్స్?పార్టీ(ఎన్?పీఈపీ) ఐదు స్థానాల్లో గెలుపొందింది. ఎన్?సీపీ మూడు, పీపుల్స్ పార్టీ ఆఫ్ అరుణాచల్ (పీపీఏ) రెండు, కాంగ్రెస్ ఒక స్థానంలో, స్వతంత్ర అభ్యర్థులు మూడు స్థానాలను కైవసం చేసుకున్నాయి. మొత్తం 60 స్థానాల్లో ఎన్నికలకు ముందే 10 స్థానాల్లో బీజేపీ ఏకగ్రీవంగా ఎన్నికైంది.

## ప్రధాని మోడీ దిగ్భ్రాంతి

విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్‌ను ఆదేశించారు. మరోవైపు, హెల్ప్ లైన్ నెంబర్లను కూడా ఏర్పాటు చేశారు. కువైట్‌లో నివసిస్తున్న వారి బంధువుల సహాయం కోసం కువైట్‌లోని భారతీయ అధికారులు హెల్ప్‌లైన్ నంబర్ o965-65505246 కూడా షేర్ చేసారు. కాగా, అంతకుముందు ఘటనపై ట్విట్టర్ వేదికగా స్పందించారు. 'కువైట్ నగరంలో జరిగిన అగ్ని ప్రమాదం బాధాకరం. నా ఆలోచనలు తమ సన్నిహితులను, ప్రియమైన వారిని కోల్పోయిన వారందరితో ఉన్నాయి. క్షతగాత్రులు కోలుకోవా లని ప్రార్థిస్తున్నాను. కువైట్‌లోని భారత రాయబార కార్యాల యం పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తోంది. బాధిత వ్యక్తులకు సహాయం చేయడానికి అక్కడి అధికారులతో కలిసి పని చేస్తోంది' అని పేర్కొన్నారు.

## భారీ వర్ష సూచన..!

తెలిపింది. పలు చోట్ల పిడుగులుపడే అవకాశం ఉందని హెచ్చరించింది. నేడు భద్రాద్రి కొత్తగూడెం, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్?, సిద్దిపేట, సంగారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్?, హనుమకొండ, కామారెడ్డి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, మెదక్ జిల్లాలో వానలు పడే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ రెండు రోజులు గాలుల వేగం 30 నుంచి 40 కిలోమీటర్ల వరకు ఉండే అవకాశం ఉందని తెలిపింది. లోతట్టు ప్రాంతాలు మునిగిపోయే అవకాశం ఉంటుందని అప్రమత్తంగా ఉండాలని సూచించింది. హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో బుధవారం సాయంత్ర వర్షం కురిసింది. వర్షాల నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని జీహెచ్ఎంసీ సూచించింది. డిజస్టర్ మేనేజ్మెంట్ టీమ్ లు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొంది.

# విద్యకు చట్టాన్ని అమలు చేయని పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

## ఎస్ఎఫ్ఐ డిమాండ్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
విద్యా హక్కు చట్టాన్ని (ఉచిత విద్య) అమలు చేయని పాఠశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి ఎన్.రాజా డిమాండ్ చేశారు. విద్యా హక్కు చట్టం ప్రకారం అర్ టి ఈఉచిత విద్య 12(1) సి ద్వారా దరఖాస్తు చేసుకున్న ఒకటో తరగతిలో ఉచిత ప్రవేశ సీట్లు పొంది ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు ఫ్రీ ఎడ్యుకేషన్ స్టూడెంట్స్ పేరెంట్స్ అసోసియేషన్ (ఎఫ్ ఈ ఎస్ పి ఎ) బృందం బుధవారం స్థానిక శ్యామల సెంటర్ లొ ఉన్న ప్రజా సంఘాల ఆఫీస్ వద్దకు వచ్చి విద్యాహక్కు చట్టం ప్రకారం వారికి ఉచిత సీట్లు వచ్చిన కొన్ని కార్పొరేట్ స్కూల్ యాజమాన్యాల నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నారని,తమ పిల్లలకు సీట్లు ఇవ్వడం లేదని తెలిపారు. అధికారులను కలిసి వినతిపత్రాలు అందజేసిన వారి సమస్య పరిష్కారం కాలేదని పాఠశాల యాజమాన్యం మొండి వైఖరితో వ్యవహరిస్తున్నారని తెలిపారు.అనంతరం తల్లిదండ్రులు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్.రాజాకి వినతి పత్రం అందజేసి వారి సమస్యలు పరిష్కారం చెయ్యాలనికోరారు. ఈ సందర్భంగా ఎన్.రాజా మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం ప్రకారం ఉచిత సీట్లు వచ్చిన విద్యార్థులకు వెంటనే స్కూళ్లలోకి ప్రవేశం కల్పించాలని కల్పించకుండా ఇబ్బంది పెడుతున్న స్కూల్ లపై వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వెంటనే దీనిపై అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు.వినతి పత్రం అందించిన వారిలో తల్లి తండ్రులు కొమ్ము సత్తిబాబు,రవి కుమార్, జి.దేవి, ఆర్.దుర్గ, ఎం.సత్య,ఏ.విజయ్,ప్రదీప్ కుమార్,చందా వాణి, ఎం. దుర్గారావు, శివ కృష్ణ, కే.రాములు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా హక్కు చట్టాన్ని అన్ని స్కూల్లో అమలు చేయాలి

- ప్రతి దరఖాస్తుదారునికి సీటు కేటాయింపుచెయ్యాలి
- ఉచిత విద్య పొందుతున్న విద్యార్థులకు స్కూల్ యూనిఫారం,బుక్స్ ఉచితంగా ఇవ్వాలి
- కొన్ని స్కూల్స్ లో విద్యార్థుల తరగతులు పట్ల వ్యత్యాసం తగదు
- ఉచిత విద్య విద్యార్థుల తల్లిదండ్రులు సంక్షేమ సంఘం అధ్యక్షులు కొమ్ము సత్తిబాబు




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
పేద,బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల కొరకు ఏర్పాటు చేసిన 2009 విద్యా హక్కు చట్టాన్ని, అన్ని స్కూళ్లలో అమలు జరిగేలా ప్రభుత్వం న్యాయం చేయాలని కోరు తున్నామని ఉచిత విద్యా విద్యార్థుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ కొమ్ము సత్తిబాబు, సెక్రటరీ ఎ. సత్తిబాబు అన్నారు.బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశం లో సంఘం నాయకులు మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఆన్లైన్లో సీట్ వచ్చినా కొన్ని పెద్ద స్కూళ్లు అమలుచేయడం లేదు,కార్పొరేట్ స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిని విడనాడి, సీటు వచ్చిన స్కూళ్లలో ప్రభుత్వం కేటాయించిన ఫీజులు కాకుండా అనాధ ఫీజులు చెల్లించకపోతే అడ్మిషన్ ఇవ్వబోమని నిరాకండిగా చెబుతున్నారు, విద్య హక్కు చట్టం ఆర్.టి.ఈ 12(1)(సి)ద్వారా వచ్చిన విద్య పొందుతున్న పిల్లలపై స్కూలుగా జనం వారు చులకన భావంతో కనబరుస్తున్నారని అందరి విద్యార్థులతో సమానంగా కూర్చోబెట్టగా వేర్వేరు గదుల్లో కూర్చోబెట్టి వాళ్లపై వివక్షత చూపుతున్నారనీ అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలకు సీట్ వచ్చిన స్కూళ్లకు వెళ్ళినప్పుడు తమపై నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించారని ఆవేదన వ్యక్తపరిచారు.ఈ సమావేశంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.రవి కుమార్,ట్రెజరర్ కె శ్రీదేవి, వైస్ ప్రెసిడెంట్ ఎ. నగేష్, జాయింట్ సెక్రటరీ ఎం.దుర్గా భాస్కర్, అడిషనల్ ట్రెజరర్ తేజస్వి, చీఫ్ అడ్వైజర్ పి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# భద్రాద్రిలో పెద్ద ఎత్తున టిడిపి శ్రేణుల సంబురాలు

- చంద్రబాబు ప్రమాణ స్వీకారం సందర్భంగా
- అన్న ఎన్టీఆర్ కు ఘన నివాళి అర్పించిన టిడిపి
- కూటమి ప్రభుత్వం రాకతో హర్షం వ్యక్తం



**భద్రాచలం , విశ్వం వాయిస్ న్యూస్ :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు బుధవారం 4వసారి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా భద్రాచలం తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కూనవరం రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి పార్టీ కార్యకర్తలు , నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు ర్యాలీగా బయలుదేరి భద్రాద్రిలో కొలువైన శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి చేరుకొని చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కాగానే 11 కొబ్బరికాయలు కొడతామని మొక్కుకున్న మొక్కులను ఆలయ ఆవరణలో తీర్చుకున్నారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకొని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైకో పాలన పోయి రామన్న రాజ్యం వచ్చిందని ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధి , సంక్షేమం కోసం పాటుపడే ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిందని నాయకులు తెలియజేశారు. పోలవరం , అమరావతి త్వరితగతిన పూర్తి చేసుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ నాయకులు కొడాలి శ్రీనివాసన్ , సీనియర్ నాయకులు కుంచాల రాజారాం , కంభంపాటి సురేష్ కుమార్ , కోనేరు రాము , అబ్బినేని శ్రీనివాస్ , అడుసుమిల్లి జగదీష్ , తాళ్లూరు చిట్టిబాబు , పోటు వెంకటేశ్వర్లు , నూతలపాటి దాసయ్య , కొడాలి చంటి రాఘవ , రేపాక రాంబాబు , దుక్కిపాటి ప్రకాషరావు , కొండవీటి అశోక్ , ఫణి ఉదయ్ కుమార్ , చల్లగుండ్ల నాగేశ్వరరావు , పళ్ళింటి దేశప్ప , పరిమి సోమశేఖర్ , నాగరాజు , వెంగమాంబ సుబ్బారావు , గున్నం రమేష్ , కృష్ణమోహన్ , దారపునేని కృష్ణ , కొండవీటి బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం కొలువుదీరిన వేళ

## గాలి సుబ్బరాజు ఆధ్వర్యంలో సంబరాలు



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**
రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం కొలువుదీరిన వేళ గాలి సుబ్బరాజు ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ధవళేశ్వరం గాలి గోవిందరావు వర్క్ షాపులో సంబరాలు నిర్వహించి, ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నారా చంద్రబాబు నాయుడు, మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్, మంత్రిగా ప్రమాణం చేసిన నిడదవోలు ఎమ్మెల్యే కందుల దుర్గేష్ లకు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేశారు.అలాగే రాజమండ్రి ఎంపీగా విజయం సాధించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి,రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసులకు అభినందనలు తెలిపారు. అనేకమంది భవన నిర్మాణ కార్మికులు, పాస్టర్లు, వికలాంగులు, స్నేహితులు, ఆత్మీయులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో గాలి సుబ్బరాజు మాట్లాడుతూ ప్రజల మనిషి చంద్రబాబు ఏది చెప్తారో అదే చేస్తారని అన్నారు. ప్రభుత్వ పథకాల అమలుకు అందరం సహకరించాలని సూచించారు.సుదర్శన్ షాపింగ్ మాల్ అధినేత లావేటి సుదర్శన్ మాట్లాడుతూ చంద్రబాబు అందరికీ సహకరించే వ్యక్తి అని కొనియాడారు.గాలి గోవిందరావు, గాలి హేమంత కుమార్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ స్వీట్ పాకెట్స్ అందజేశారు.

# చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి తరలిన ఎటపాక తెలుగు తమ్ముళు

- నూతన ప్రభుత్వంతో రాష్టంలో సంక్షేమాభివృద్ధి
- టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి ముమ్వా శ్రీనివాస్



**ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ :**
ఏపీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు కేసరపల్లి ఐటి పార్కు , గన్నవరం ఎయిర్పోర్టు వద్ద విజయవాడలో చేపట్టనున్న ప్రమాణ స్వీకారోత్సవానికి మంగళవారం ఎటపాక మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఐదేళ్లుగా రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక పాలనకు తమ ఓటు ద్వారా ప్రజలు ముగింపు పలికారని అన్నారు. కూటమి తరపున ఏర్పాటైన నూతన ప్రభుత్వంలో రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రన్న – మంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో ప్రజలందరికీ మంచి జరుగుతుందనే నమ్మకం ఉందన్నారు. ప్రమాణ స్వీకారానికి వెళ్ళిన వారిలో టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి ముమ్వా శ్రీనివాస్ , మాజీ జెడ్పీటిసి గోడేటి రవికుమార్, ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, ముమ్వా రాము, పసుపులేటి రాంబాబు, అను గోజు మురళి, వీర్రాజు, తుర్రం సూర్యం తదితరులుఉన్నారు.

# బాల కార్మిక నిర్మూలన మనందరి బాధ్యత




**ఏలేశ్వరం, ప్రత్తిపాడు, విశ్వం వాయిస్:**
న్యాస్సమాజంలో బాల కార్మిక నిర్మూలన మన అందరి బాధ్యత అని ప్రత్తిపాడు బార అసోసియేషన్ మాజీ ముఖ్యమంత్రి అధ్యక్షులు బుగత శివ అన్నారు. ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడుతూ 16 సంవత్సరాల లోపు బాల బాలికలతో పనిచేయిస్తే చట్టరీత్యా నేరస్తులు అవుతారన్నారు. బారసోసియేషన్ కార్యదర్శి బొంగులూరి మధుబాబు మాట్లాడుతూ కర్మాగారాల్లో, కాఫీ హొటల్లో, ఇళ్లల్లో బాలభాలికలతో పని చేయిస్తున్నట్లు ఎవరి దృష్టి కైనా వస్తే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని, వారిని అధికారులే తీసుకెళ్లి పాఠశాలలో చదివించడంతోపాటు, యజమానులు కఠినంగా శిక్షించే అవకాశం ఉందని అన్నారు. న్యాయవాది అవసరాల దేవి మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల్లో ముఖ్యమైనది బాల బాలికలు విద్యా హక్కు అని వారి బంగారు భవిష్యత్తును కాపాడాలని కోరారు, ఇటీవల మానవ అక్రమ రవాణా పెరిగిపోయిందని దీనికి బాలికలు భవిష్యత్తు కోల్పోతున్నాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి విషయాల్లో ఎవరికైనా అవసరం అయితే మండల లీగల్ సర్వీస్ అథారిటీ సంప్రదించి న్యాయం ఉచితంగా పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కుసుమంచి సూర్యప్రకాశరావు తదితరులు ఉన్నారు.

# ఆదిరెడ్డి వాసు ఎమ్మెల్యేగా

## ఘన విజయం సాధించిన సందర్భంగ 101 కొబ్బరికాయలు కొట్టిన ఆది రెడ్డి అప్పారావుదంపతులు

**29వ వార్డులో కడియాల వీరభద్రరావు ఇంటిదగ్గర కేక్ కట్ చేసి సంబరాలు**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :**
రాజమహేంద్రవరం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ ఘనవిజయం సాధించిన సందర్భంగా కడియాల వీరభద్రరావు మరియు వారి కుమారులు కడియాల వాసు, కడియాల శ్యామ్ కుమార్ వారి ఆధ్వర్యంలో ఆదిరెడ్డి అప్పారావు సతీమణి వీర రాఘవ మ్మ దంపతులచే శ్రీ శ్యామలాంబ అమ్మవారు గుడికి విచ్చేసి 101 కొబ్బరికాయలు కొట్టి అమ్మవారికి ముక్కు తీర్చుకున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కడియాల వీరభద్ర రావు ఇంటిదగ్గర 29వ వార్డు కార్యకర్తలు, అభిమానుల మధ్య కేక్ కట్ చేసి వార్డు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ఘనవిజయం సాధించిందని అలాగే కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకువెళ్లడంలో ఏ మాత్రం సందేహం లేదని, అలాగే రాజమండ్రి లో పలు అభివృద్ధి పనులు ఎమ్మెల్యేగా వాసు చేస్తాడని అన్నారు. ఈ కార్యక్రమంలో దొండపాటి సత్యంబాబు, చల్లగాలి రాజు, సిహెచ్ గోవిందు, కర్రీ సతీష్, ఆట్టాడ రవి, చాపల రాజు, దాస్యం ప్రసాద్ ,వీర్రాజు ,ఈశ్వరి, రౌతు వాసు, వరలక్ష్మి, కుమారస్వామి, మరియు 29 వ వార్డు టిడిపి కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆదిరెడ్డి వాసుగా ఘన విజయం

## మొక్కు తీర్చుకున్న ఆదిరెడ్డి దంపతులు

- 29వ వార్డులో కడియాల వీరభద్రరావు ఇంటిదగ్గర కేక్ కట్ చేసి సంబరాలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
రాజమహేంద్రవరం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ ఘనవిజయం సాధించిన సందర్భంగా కడియాల వీరభద్రరావు మరియు వారి కుమారులు కడియాల వాసు, కడియాల శ్యామ్ కుమార్ వారి ఆధ్వర్యంలో ఆదిరెడ్డి అప్పారావు సతీమణి వీర రాఘవమ్మ దంపతులచే శ్రీ శ్యామలాంబ అమ్మవారు గుడికి విచ్చేసి 101 కొబ్బరికాయలు కొట్టి అమ్మవారికి ముక్కు తీర్చుకున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కడియాల వీరభద్ర రావు ఇంటిదగ్గర 29వ వార్డు కార్యకర్తలు, అభిమానుల మధ్య కేక్ కట్ చేసి వార్డు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ఘనవిజయం సాధించిందని అలాగే కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకువెళ్లడంలో ఏ మాత్రం సందేహం లేదని, అలాగే రాజమండ్రి లో పలు అభివృద్ధి పనులు ఎమ్మెల్యేగా వాసు చేస్తాడని అన్నారు. ఈ కార్యక్రమంలో దొండపాటి సత్యంబాబు,చల్లగాలి రాజు, సిహెచ్ గోవిందు, కర్రీ సతీష్, ఆట్టాడ రవి,చాపల రాజు, దాస్యం ప్రసాద్ ,వీర్రాజు , ఈశ్వరి, రౌతు వాసు,వరలక్ష్మి, కుమారస్వామి,మరియు 29 వ వార్డు టిడిపి కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చిన్ని సేవలు చిరస్మరణీయం

## - కాపు ఉద్యమ నేత మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**
కాపు ఉద్యమాలలో జక్కంపూడి చిన్ని ప్రధాన పాత్ర వహించేవారని కాపు ఉద్య మ నేత మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం అన్నా రు. దివంగత జక్కంపూడి రామ్మోహన రావు సోదరుడు జక్కంపూడి శ్రీనివాస రావు (చిన్ని) అకాల మరణం కాపు ఉద్యమానికి తీరనిలో టని అన్నారు. బుధవారం రాజమహేంద్రవరం స్థానిక నారాయణపురంలోని జక్కం పూడి చిన్ని కుటుంబ సభ్యు లను పద్మనాభం పరామర్శిం చారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో కాపులకు ఏ సమస్యవచ్చినా క్షణాల్లో పరిష్కరించేవా రన్నారు.చిన్ని మరణం కాపుసమాజానికే కాకుండా ఈ ప్రాంత ప్రజలకు ముఖ్యంగా జక్కంపూడి రాజాకు కనబడనిలోటన్నారు. చిన్ని కుటుంబానికి అండగా ఉంటానని కుమారుడు జక్కంపూడి రాహుల్ దత్తాకు ధైర్యంచెప్పారు.కుటుంబ సభ్యులు జక్కంపూడి ప్రకాష్, జక్కంపూడి కృష్ణ,వాసిరెడ్డి సత్యన్నారాయణ,తోట బాబ్జి, సుధా,హర్ష,గంగారాం, సురేష్, సతీష్ లకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డి.సి.సి.బి చైర్మన్ ఆకుల వీర్రాజు, కురుమళ్ళ ఆంజనేయులు,అడపా వెంకట రమణ,మందారపు వీర్రాజు,లంక సత్యన్నారాయణ, గణేశులు, రాంబాబు, లచ్చబాబు,గౌతు స్వామి,ధర్నాల దొరబాబు,కొత్తపేట రాజా,ఎన్.ఎస్.యు.ఐ. సందీప్ తదితరులు పరామర్శించినవారిలో ఉన్నారు.



# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

గురువారం/ జూన్/13/2024

04

www.viswamvoice.com




## పండుగ వాతావరణంలో
# విద్యార్థులకు ఘన స్వాగతం

### ప్రవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు.. భద్రాద్రి జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



**భద్రాద్రికొత్తగూడెం , విశ్వం వాయిస్ న్యూస్ :** జూన్ 12 పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా భద్రాద్రి జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల పాల్వంచ మండలం ప్రశాంత్ నగర్ ఎంపీపీఎస్ పాఠశాల , లక్ష్మీదేవిపల్లి మండలం కొత్తూరు ఎంపీపీ పాఠశాల , గొల్లగూడెం జిపిఎస్ పాఠశాల , చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని ఎంపీపీఎస్ పాఠశాలలో జరుగుతున్న బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు , ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 12 అంటేనే పాఠశాలలు ప్రారంభం మనందరికీ తెలుసని , సుమారు 50 రోజుల సెలవులు అనంతరం తిరిగి పాఠశాలలకు విద్యార్థులు వచ్చే రోజు చాలా ముఖ్యమైనదని ఆమె తెలిపారు. పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం చాలా సంతోషకరమని ఆమె తెలిపారు. బడిబాట కార్యక్రమం ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నప్పటికీ ఈ సంవత్సరం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నప్పటికీ , ఎన్నికల సంఘం కల్పించిన ప్రత్యేక వెసులుబాటుతో మూడు నెలలు ఎంతో కష్టపడి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలలన్నిటికీ మరమ్మత్తులు చేపట్టామని తెలిపారు. గత కాలంలో జూన్ నెలాఖరు నాటికి పాఠ్యపుస్తకాలు పంపిణీ జరిగేదని కానీ ప్రస్తుతం ముఖ్యమంత్రి చొరవతో విద్యా సంవత్సరం మొదటి రోజే విద్యార్థులకు ఏకరూప దుస్తులు , పాఠ్యపుస్తకాలు పంపిణీ జరిగాయని తెలిపారు. ఖచ్చితమైన ప్రణాళిక ద్వారా మాత్రమే పాఠశాలలో మొదటి రోజున ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు విజయవంతం చేయగలిగామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 63 వేల మంది విద్యార్థినీ విద్యార్థులకు కేవలం 20 రోజుల్లోనే తయారీ ప్రక్రియ పూర్తి చేసామని, దీనికోసం అధికారులు రాత్రింబవళ్లు కష్టించారని తెలిపారు. జిల్లాలోని 858 పాఠశాలలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులు చేపట్టామని ,మరమ్మత్తుల కోసం రూ.26 కోట్ల నిధులు మంజూరు చేశామని తెలిపారు. ప్రతి పాఠశాల గదులలో రెండు ఫ్యాన్లు , రెండు లైట్లు , తాగునీరు , విద్యార్థిని, విద్యార్థులకు మరుగుదొడ్లు విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేశామని తెలిపారు. కేవలం నెలన్నర వ్యవధిలో 70 శాతం పాఠశాలలు పనులు పూర్తి చేశామని , రానున్న 15 రోజుల్లో జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పనులు పూర్తవుతాయని తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యా పాఠశాలలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రులు వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వం విద్యా రంగంపై ప్రత్యేక దృష్టి సాధించిందని, అన్ని సదుపాయాలు కల్పించిందని ఆమె తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు ఎంతో అనుభవం కలిగిన వారని ప్రతి ఒక్క విద్యార్థి పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుని విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. రాబోవు రోజుల్లో విద్యారంగంలో ఇంకా ఎక్కువ సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, బడి ఈడు పిల్లలందరూ పాఠశాలల్లో ఉండాలే కాని మరే ఇతర పనులకు వెళ్లరాదని కలెక్టర్ కోరారు. విద్యార్థుల చదువు తల్లిదండ్రులకు భారం కాకుండా ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని ప్రైవేటు విద్యాసంస్థలకు వెళ్లితే ఫీజులు భారం పడుతుందని ఆమె తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో బోధనలు ప్రభుత్వం చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం మండలం గొల్లగూడెం జిపిఎస్ పాఠశాల నందు బడిబాట కార్యక్రమం గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ కంచికచర్ల చంద్రశేఖర్ , మున్సిపల్ చైర్మన్ కాపు సీతామాలక్ష్మి , డిఆర్డిఓ విద్యా చందన , కొత్తగూడెం ఆర్డీవో మధు , జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి , మున్సిపల్ కమిషనర్ శేషాంజనస్వామి , తాసిల్దార్లు , ఎంపీడీవోలు , ఎంపీవోలు , ఎంపీపీలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పేద విద్యార్థినికి
# ఆర్థిక సహాయం

### డాక్టర్ రాయవరపు సత్యభామ, కూటమి మహిళల అందజేత



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :**

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం రాయవరపు సత్యభామ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ రాయవరపు సత్యభామ మరియు కూటమి మహిళా సభ్యులు ఇంద్రపాలెం గ్రామంలో విజ్ఞేశ్వరనగర్ నందు పదవ తరగతి చదువుతున్న కీర్తి విద్యార్థినికి ఆర్థిక సహాయం పదివేల రూపాయలను కూటమి మహిళా సభ్యులు చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా సత్యభామ మాట్లాడుతూ చదువుకు విద్యార్థిని విద్యార్థులు అధిక ప్రాధాన్యత ఇస్తూ..ఉన్నతమైన స్థితిలో ఉండి అభివృద్ధి చెందాలని,మేము మా ట్రస్ట్ ధ్యార అనేక సేవలు చేస్తున్నాం భవిష్యత్తులో మరిన్ని సేవలు చేస్తాం అని ఆమె అన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన మాజీ ఎమ్మెల్యే
# అనంతలక్ష్మీ సత్తిబాబు దంపతులు



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా నాలుగవ సారి ప్రమాణ స్వీకారం చేసిన నారా చంద్రబాబునాయుడును ఉండవల్లి లోని వారి స్వగృహమునందు కాకినాడ రూరల్ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు "పిల్లి" దంపతులను అభినం దించారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో జనసేన పార్టీ అభ్యర్థి పంతం నానాజీ అత్యధిక మెజారిటీతో విజయం సాధించడంలో మీ యొక్క కృషి అమోఘమైనదని కొనియాడారని వారు తెలిపారు.


## రానున్న వరదల దృష్ట్యా
# అప్రమత్తత అవసరం

### ముంపు నిర్వాసితులకు పునరావాసం, పరిహారం అందించాలి సిపిఐ రాష్ట్ర కమిటీ డిమాండ్



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** జూలై, ఆగస్టు, సెప్టెంబర్ మాసంలో గోదావరి వరదలు సమీపించే తరుణంలో ముంపు బాధితులకు పునరావాసం, పరిహారం అందించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్యనారాయణ (నాని ) డిమాండ్ చేశారు. ఎటపాక మండలంలోని గన్నవరంలో సీపీఐ పార్టీ అధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వరదలు సంభవించే సమయం కావడంతో వరద ముంపుకు గురికాకముందే నిర్వాసితులకు టర్పలిన్‌లు, కొవ్వొత్తులు, బియ్యం, నిత్యావసర సరుకులు అందజేయాలన్నారు. ముంపులో ఉన్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా పోలవరం నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి, నిర్వాశితులకు పరిహారం, పునరావాసం కల్పించాలన్నారు. ప్రతీఏటా బ్యాక్ వాటర్ ప్రభావంతో ముంపునకు గురవుతున్న వారిని ముందుగానే పోలవరం పునరావాసం కల్పించి పరిహారం అందజేయాలని నూతన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి స్వర్ణ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు విష్ణుమూర్తి, సీపీఐ డివిజన్ సహాయ కార్యదర్శి వాసం రాము, సీపీఐ మండల కార్యదర్శి నాగరాజు, ఎంపిటిసి కంటే రాజు, మాజీ ఎంపిటిసి ముత్తయ్య, గడ్డం వెంకటేశ్ పాల్గొన్నారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో నూతన ప్రభుత్వం
# ప్రమాణ స్వీకారం సందర్భంగా కేక్ కటింగ్



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్:** అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామపంచాయతీ పరిధిలో గల కమసాల మామిడి నందు రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేస్తున్న పవన్ కళ్యాణ్ ముందుగా బోడసకుర్రు లో గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఈ రాష్ట్రానికి నాలుగో సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడుతున్న నారా చంద్రబాబు నాయుడు డోక్రా మహిళలతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా యానిమేటర్ నక్క బేబీ,గెద్దాడ లక్ష్మి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మోసగంటి దుర్గారావు, రొక్కాల నాగేశ్వరరావు,జల్లి వెంకటేశ్వరరావు,విప్పర్తి రామకృష్ణ, నాగవరపు ఈశ్వరరావు, కాండ్రేకుల లక్ష్మి, ఇళ్ల లక్ష్మి,అయినవిల్లి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేటలో అబంరానంటిన ప్రమాణ స్వీకార సంబరోత్సవం



### ప్రమాణ స్వీకారం తిలకించేందుకు కొత్తపేట సుబ్బరాజు కళ్యాణ మండపంలో మండల కూటమి నాయకులు స్క్రీన్ ఏర్పాటు
### కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న నాయకులు

**కొత్తపేట, జూన్ 12. విశ్వం వాయిస్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు మరియు మంత్రిగా పవన్ కళ్యాణ్ మంత్రివర్గ ప్రమాణ స్వీకారం తిలకించేందుకు కొత్తపేట సుబ్బరాజు కళ్యాణ మండపంలో మండల కూటమి నాయకులు స్క్రీన్ ఏర్పాటు చేయడం జరిగింది.పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో చప్పట్లతో కేరింతలతో హాల్ మారు మ్రోగిపోయింది. నారా చంద్రబాబు నాయుడు అనే నేను కొణిదెల పవన్ కళ్యాణ్ అనే నేను అనగానే ప్రాంగణం దద్దరిల్లిపోయింది. స్క్రీన్ వీక్షిస్తున్న వారిలో ఒక్కసారిగా సందడి నెలకొంది.బాణా సంచా పేల్చి హొరెత్తించారు.పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు. కొత్తపేట మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్ ముత్యాల బాబ్జి రెడ్డి రామకృష్ణ ఆలపాటి కృష్ణమూర్తి గుబ్బల మూర్తి ముద్రగడ సుబ్బారావు విల్ల మారుతి సలాది చిన్ని నిమ్మకాయల చిన్న ముద్రగడ పని కొప్పిశెట్టి వాసు బూసి విష్ణు తమ్మన సాయి ప్రసాద్ శ్రీఘోళపు రాధాకృష్ణ కముజు తాతాజీ రాయుడు శీను అంబటి సాగర్ చికరమిల్లి జాన్ బొరుసు లక్ష్మణరావు రాయి దుర్గారావు ఆన్యం మునిష్ ముత్యాల చిన్న స్వామి కందేరి సత్యనారాయణ చోడపనీడి గోవింద్ బొక్కా ప్రసాద్ శీలం కొండబాబు గూనపాటి రమేష్ కొప్పిశెట్టి సత్తిబాబు కుడుపూడి శీను సలాది అంజి కోటిపల్లి దామోదర్ వాసంసెట్టి శీను బొంతు భూషణం తదితర తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గన్నవరం కేసరిపల్లి వేదికపై అతిరధమహారధుల మధ్య
# ప్రమాణ స్వీకారం చేసిన ముఖ్యమంత్రులకు శుభాకాంక్షలు



**కొత్తపేట జూన్ 12. విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబుకు ఒడిసా రాష్ట్రానికి తొలి బీజేపీ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన మోహన్ చరణ్ లకు రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 4 వసారి మన రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రిగా పని చేయడం ఆనందదాయకంగా ఉంద న్నారు. 24 మంది వివిధశాఖల మంత్రి వర్గంతో గన్నవరం వద్ద కేసరిపల్లి వేదికపై అతిరధమహారధుల మధ్య ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిధులుగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ, జాతీయ అధ్యక్షులు నడ్డా,అమిత్ షాతో సహా 8 మంది కేంద్రమంత్రులు, రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, వెంకయ్యనాయుడు, ఇతర రాష్ట్ర ముఖ్యమంత్రులు హాజరై అభినందించడం జరిగిందన్నారు. చంద్రబాబుకు, ఉప ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న పవన్ కల్యాణ్, నారా లోకేష్, సత్యకుమార్ యాదవ్ మిగతా మంత్రి బృందానికి పాలూరి అభినం దనలు తెలియజే శారు. ఇకనుంచి మన రాష్ట్రం అభివృద్ధి పదం వైపు పయనిస్తుందన్నారు.ఈ వేడుకను తిలకించ డానికి వెళ్లినఈ వేడుకను తిలకించడానికి వెళ్లిన బీజేపీ, టీడీపీ, జనసేన కార్యకర్తలతో సభా ప్రాంగణం కిక్కిరిసిందన్నారు.

# ఎన్డీఏ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం ఏర్పాటు

### అల్లవరం మండలంలో విజయోత్సవం జరుపుకుంటున్న ప్రజలు



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :** ఎన్డీఏ కూటమి ప్రమాణ స్వీకారం సందర్భంగా అల్లవరం మండలంలో ప్రజలు విజయోత్సవాలతో ఉన్నారు. బుధవారం అన్ని గ్రామాల్లోని టిడిపి, జనసేన, బిజెపి అభిమానులు గ్రామాల్లో పలుచోట్ల ఎల్సిడిలు ఏర్పాటు చేసి, భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, విజయోత్సవాల్లో పాల్గొన్నారు. మంత్రివర్గంలో రామచంద్రపురం ఎమ్మెల్యేగా గెలిచిన వాసంశెట్టి సుభాష్ కు మంత్రి పదవి రావడంతో గంధం పల్లంరాజు సుభాష్ ఫ్లెక్సీలు భారీగా ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామంలో కేకులు కట్ చేసి బాణాసంచా కాల్చి వారి అభిమానం చాటు చేసుకున్నారు.

## చెరుకూరి ఆధ్వర్యంలో చంద్రన్న
# ప్రమాణస్వీకారోత్సవ సంబరాలు

### ఎన్డీఏ ఆధ్వర్యంలో గోపీనాథ్‌కు సత్కారం



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారోత్సవ సంబరాలను ప్రజలు ప్రత్యక్షంగా తిలకించడానికి కోరుకొండ చెరుకూరి విద్యాలయం అధినేత చెరుకూరి గోపీనాథ్ ఆధ్వర్యంలో భారీ ఎల్ఈడి తెరలను ఏర్పాటు చేశారు. బుధవారం కోరుకొండ చెరుకూరి విద్యాలయం ఆవరణలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాలుగోవ ప్రమాణ స్వీకారోత్సవం ప్రజలు తిలకించడానికి భారీ ఏర్పాట్లు చేశారు. ఎన్డిఏ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున విచ్చేసి ప్రమాణ స్వీకారం తిలకించి ఆనందంతో చంద్రబాబు నాయుడు పవన్ నాయకత్వం వర్ధిల్లాలి అంటే నినాదాలు చేస్తూ హర్షిత్రేఖ ధ్వనులు వ్యక్తం చేశారు. అనంతరం ఎన్ డి ఏ నాయ కుల ఆధ్వర్యంలో గోపీనాథ్ ని అభినందిస్తూ పూలమాలలు వేసి సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గోపీనాథ్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ ఆగడాలు నేటితో సమాధి చేయబడ్డాయని, మరల అటువంటి సందర్భాలు పునరావృతం కాకుండా ప్రజలు ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారని, చంద్ర బాబు ఆధ్వర్యంలో రాష్ట్రంలో యువతకు ఉపాధి, రాష్ట్ర అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. అనంతరం ఈ కార్యక్రమాని తిలకించడానికి విచ్చేసిన ప్రజలందరూ భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున విచ్చేశారు.

# ఏపీలో కూటమి ప్రమాణ స్వీకారాన్ని పురస్కరించుకొని కేకు కట్ చేసిన సిపిఐ ఎంఎల్ పలివెల



సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:
తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల కేంద్రంలో రాష్ట్రవ్యాప్తంగా నారా చంద్రబాబు నాయుడు,జనసేనా అధ్యక్షుడు కొణిదల పవన్ కళ్యాణ్,నారా లోకేష్ ప్రమాణ స్వీకారాన్ని పురస్కరించుకొని సిపిఐ ఎంఎల్ పార్టీ కార్యాలయంలో బుధవారం సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు తూర్పుగోదావరి జిల్లా సెక్రెటరీ పలివెల వీరబాబు కేక్ కట్ చేసి పలువురు పార్టీ కార్యకర్తలకు అభిమానులకు పంచారు. ఈ సందర్భంగా పలివెల వీరబాబు మాట్లాడుతూ ఏపీలో టీడీపి-జనసేన-బీజేపీ ఘన విజయం సాధించడం ఆనందదాయకమని అన్నారు. గడిచిన వైకాపా ఐదేళ్ల పాలనలో అభివృద్ధిలో ఏపీ పదేళ్లు వెనక్కి వెళ్లిందన్నారు. చంద్రబాబు విజన్‌తోనే ఏపీ అభివృద్ధి సాధ్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల దేశాభివృద్ధికి మోడీ సహకారం అందించాలని కోరుతున్నానని అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో రాజానగరం నియోజకవర్గంలో పోటీ చేసిన బత్తుల బలరామకృష్ణకు సిపిఐ ఎంఎల్ పార్టీ పూర్తి సహకారాన్ని అందించడం జరిగిందని అన్నారు. గతంలో ప్రభుత్వాల మాదిరిగా కాకుండా పేద ప్రజలకు సీలింగ్ భూములు రాజానగరం నియోజకవర్గంలో పేద ప్రజలకు అందజేయాలని కోరుతున్నానని అన్నారు. అలాగే పెరిగిన నిత్యవసర ధరలను తగ్గించి ప్రజలను ఆదుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. పెరిగిన కరెంటు బిల్లులను తగ్గించాలని,కరెంటు బిల్లు పేరుతో కొన్ని పథకాలను ఆపిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కిందని నేటి ప్రభుత్వం అలాంటి తప్పిదాలు చేయకుండా చూడాలని అన్నారు. ఈరోజు ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు,పవన్ కళ్యాణ్,నారా లోకేష్ తదితర మంత్రులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని పలివెల వీరబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సిద్దే నాగరాజు, నందమూరి చిట్టి స్వామి,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పలివెల జ్యోతి,తెలగరాపు రమేష్,బర్లింకల రాజు,వేటూరి నానాజీ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలోని ప్రతి నాయకుడు కార్యకర్తకు అండగా నిలుస్తాం

- అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి
- అనపర్తి మండల పార్టీ నాయకులు కార్యకర్తల సమావేశం



అనపర్తి, విశ్వం వాయిస్ న్యూస్:
అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు సహనంతో ఉంటూ వైఎస్ఆర్సిపి పార్టీను గ్రామాలలో మరియు నియోజకవర్గ స్థాయిలో ముందుకు తీసుకువెళ్లాలని చెబుతూ ఓటమి శాశ్వతం కాదు గెలుపు కోసం ముందుకు సాగుతూ మన వంతు ప్రయత్నం మనం చేస్తూ ప్రతీ గ్రామాలలో ఉన్న వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటామని అన్నారు. బుధవారం అనపర్తి లోని పార్టీ కార్యాలయం లో జరిగిన అనపర్తి మండల స్థాయి వై ఎస్ ఆర్ సి పి నాయకుల కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ మరియు ప్రతి గ్రామాలలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు ఒకరికొకరు కలిసిమెలిసి వచ్చే ఆపదలను ఎదుర్కోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా అధికార పార్టీ వాళ్లు ఇటువంటి కార్యాచరణలు చేపట్టిన వాటిని అధిగమిస్తూ న్యాయ వ్యవస్థ ద్వారా తగిన పరిష్కారం చేకూరుస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనపర్తి మండలం సత్తి రామకృష్ణారెడ్డి,సబ్బెళ్ల కృష్ణారెడ్డి ,నల్లమల్లి మురళి ,సత్తి సూరా రెడ్డి,సత్తి వెంకట రెడ్డి,సత్తి రామ రెడ్డి , పులగం బుల్లి రెడ్డి, కర్రి దాసు ,బందారు శ్రీనివాస్, కె ఎస్ ఎన్ రెడ్డి,మేడపాటి గంగిరెడ్డి,కోణాల సాయి,వల్లభ శెట్టి రామ సతీష్ ,కొండేటి భీమేష్ ,కొవ్వూరు సత్యనారాయణ రెడ్డి,నల్లమల్లి నాగిరెడ్డి, తాడి సూరారెడ్డి, మల్లిడి గంగ రాజు,అబ్బు , వాసంశెట్టి వెంకట్రావు, పెనుగొండ శ్రీను, మరియు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పురుషోత్తపట్నంలో అంబరాన్నంటిన తెలుగుదేశం నాయకుల సంబరాలు



పురుషోత్తపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :
తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామంలో స్థానిక తెలుగుదేశం నాయకులు ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మండ రాంబాబు, చెరుకూరి వీరబాబు, వేములపల్లి గంగరాజు, కాకర్ల రవి, నూతంగి నాగు, కడిమి కార్తీక్, దొడ్డిగర్ల రాజు,గున్నయ్య, దుర్గారావు,కాజాపాల్గొన్నారు.

## మంత్రి సుభాష్‌కు అభినందనల వెల్లువ.!



అమలాపురం, టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :
ఏపీ మంత్రిగా నేడు ప్రమాణస్వీకారం చేసిన వాసంశెట్టి సుభాష్ కు అభినందనలు తెలియజేసిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అమలాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, అల్లాడ స్వామి నాయుడు, ఆశెట్టి ఆదిబాబు, బొర్రా ఈశ్వరరావు, దున్నాల దుర్గ తదితరులు.

## రోడ్డుపై దగ్ధమైన ద్విచక్ర వాహనం.!



అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్:
డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మహిపాల వీధి వెంకటేశ్వరస్వామి ఆలయం ఎదురుగా గల రోడ్డు పై వెళ్తున్న ద్విచక్ర వాహనం అగ్నికి ఆహుతయింది. బుధవారం మధ్యాహ్నం 2 గం.ల సమయంలో రోడ్డుపై వెళ్తున్న యువకుల ద్విచక్ర వాహనం నుండి పొగలు రావడంతో అప్రమత్తమైన యువకులు బైక్ స్టాండు వేసి క్రిందికి దిగి చూడగా వెంటనే ఇంజిన్ నుండి మంటలు చెలరేగి వాహనం తగలబడి పోయింది. అయితే ఆ యువకులు ఎవరనేది తెలియలేదు.

# సీతానగరం మండలంలో తెలుగుదేశం ప్రమాణస్వీకార సంబరాలు



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:
తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలో జీవీకే ఫంక్షన్ కన్వెన్షన్ హాలులో ఏర్పాటుచేసిన లైవ్ కాస్టస్ స్క్రీన్ ల ద్వారా జరిగిన ప్రమాణ స్వీకారాలను మండలంలో ఉన్న తెలుగుదేశం ,జనసేన నాయకులు కార్యకర్తలు మండల అధికారులు పూర్తిగా హాజరై కార్యక్రమాన్ని తిలకించారు. అందులో భాగంగానే ప్రమాణ స్వీకార కేకును ముగ్గళ్ళ గ్రామ ప్రెసిడెంట్ గెడ్డం తిమ్మారావు ఆధ్వర్యంలో కటింగ్ చేశారు. ఈరోజు చాలా ఆనందంగా ఉందని రాక్షస పాలన పోయి రామరాజ్యం వచ్చిందని రాబోయే రోజులన్నీ మంచి రోజులని ఉద్యోగాలు వస్తాయని పేదవాడి కష్టం తీరుతుందని అన్ని వర్గాల వారికి చంద్రబాబు న్యాయం చేస్తారని ఆంధ్ర రాష్ట్రం గర్వించదగ్గరోజని తెలుగుదేశం నాయకులు కలగర బాలకృష్ణ సంగాని చినపోసియ్య పుక్కాల శ్రీను పలువురు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గెడ్డం తిమ్మారావు ,గద్దె వెంకటకృష్ణ చౌదరి, పెండ్యాల స్వామి బాబు, కలగల బాలకృష్ణ, పోలిని కృష్ణ, షేక్ మీరా షరీఫ్ (రాజు), సింగవరం సర్పంచ్ సంగాని చిన పోసియ్య, పూక్కాల శ్రీను, మాజీ టి.డి.పి ఎంపిపి మండలంలోని అన్ని శాఖల అధికారులు తెలుగుదేశం జనసేన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో అందరూ సహకరించాలి జిల్లా ఎస్పిఎస్ శ్రీధర్



అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :
బుధవారం జిల్లా పోలీసు కార్యాలయం, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఎస్పీ యస్. శ్రీధర్ ఐ.పీ.ఎస్., వారు మరియు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పి ఎస్.ఖాదర్ బాషా ఆదేశాల మేరకు నిన్న అనగా ది.11.06.2024 న ఎన్ఫోర్స్మెంట్లో భాగంగా కొత్తపేట సబ్-డివిజన్ డిఎస్పి కె. వెంకట రమణ, రావులపాలెం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎమ్. రాం కుమార్ ఆధ్వర్యంలో ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ ఎస్. శ్రీనివాస్ మరియు సిబ్బంది ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి అతనివద్ద ఉన్న 5 లీటర్ల నాటు సారాయి స్వాదీనపరచుకుని ఒక కేసును నమోదు చేసి కోర్టు ద్వారా రిమాండ్ కు పంపడమైనది. జిల్లాలో ఎన్నికల అనంతరం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండుటకుగాను, జిల్లా మొత్తం సెక్షన్ . 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నది. కావున ఎటువంటి అల్లర్లలో పాల్గొన్నా కఠిన చర్యలు తప్పవు. జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ మరియు ప్రత్యేక బలగాలు నిరంతరం రాత్రి, పగలు గస్తీ తిరుగుతున్నారు. అదేవిధంగా ప్రజలందరూ ఎవరన్నా అపరిచితులు రాత్రి సమయాలలో అనుమానాస్పదంగా సంచరిస్తుంటే పోలీస్ వారికి సమాచారం అందిచవలెను. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే ఎవర్నీ ఉపేక్షించేది లేదు. శాంతిభద్రతల పరిరక్షణే పోలీస్ ప్రాధాన్యత. శాంతియుత వాతావరణానికి భంగం కలగనీయొద్దు. ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉంటాయి. చట్టపరిధిలో ఉన్న పరిష్కార మార్గాలను అనుసరించాలి. చట్ట పరిధిలో అందరూ సమానమే అన్న విషయాన్ని గుర్తుంచుకోండి. కవ్వింపు చర్యలకు ఎవ్వరు పాల్పడినా చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ప్రశాంతంగా ఉండే ఈ ప్రాంతంలో తమ మాటల ద్వారా చర్యల ద్వారా అనవసరమైన అలజడి సృష్టించినట్లయితే అటువంటి వారిపై చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. శాంతి భద్రతల పరిరక్షణలో అందరూ సహకరించాల్సిందిగా కోరిన జిల్లా ఎస్ పి ఎస్ శ్రీధర్.

## మంత్రి నాదెండ్ల మనోహర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే నానాజీ



కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:
ఆంధ్రప్రదేశ్ నూతన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నాదెండ్ల మనోహర్ ను విజయవాడలో కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాకినాడ రూరల్ నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ తరుపున అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన నానాజీను మంత్రి మనోహర్ అభినందించారు.

## పవన్ ప్రమాణ స్వీకారం ఆనందంలో అభిమానులు



కాకినాడసిటీ ,విశ్వం వాయిస్ న్యూస్:
జనసేనాని పవన్ కళ్యాణ్ రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా కాకినాడ నగరంలో జనసైనికులు సందడి చేశారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ సమక్షంలో మంత్రిగా బాధ్యతలు చేపడుతున్న సమయంలో జనసైనికుడు మచ్చ గంగాధర్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి కేకు కట్ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. బుధవారం సుమారు మధ్యాహ్నం 12 గంటల సమయంలో కాకినాడ జగన్నాధపురం వంతెన వద్ద గంగాధర్ భారీ ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించారు. పవన్ కళ్యాణ్ అను నేను రాష్ట్ర మంత్రిగా ప్రమాణం చేస్తున్నాను అని అన్న సమయంలో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచి రంగురంగుల బుడగలను ఎగురవేశారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి కలిసి పని చేసిందన్నారు. వారి విధానాలు నచ్చడంతో రాష్ట్రంలోని ఓటర్లు భారీ విజయానందిం చారన్నారు. వైకాపా హయాంలో అన్ని వర్గాల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని అటువంటివి ఏమీ లేకుండా ఈ కూటమి పాలనలో శుభపాలన జరుగుతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు శివ, కామేశ్వరరావు, బత్తి రాజు, నాగేశ్వరరావు, కుమారి, రత్నం తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన జిల్లా అధికారులు



కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడుగారి ప్రమాణ స్వీకార మహోత్సవ వేడుకను జిల్లా అధికారులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. బుధవారం కలెక్టరేట్ వివేకానంద హాలు నుంచి ప్రత్యక్ష ప్రసారం వీక్షించే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జె. నివాస్..జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి ఎస్.భరణి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె. నివాస్ మాట్లాడుతూ..ప్రభుత్వ సూచనల మేరకు బుధవారం గన్నవరం కేసనపల్లిలో అత్యంత వైభవంగా నిర్వహించిన రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇతర మంత్రివర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జిల్లాలో అన్ని మున్సిపాలిటీలు, ఇతర ప్రాంతాల్లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలు వీక్షించేందుకు అధికార యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేశారన్నారు. జిల్లాలో మున్సిపాలిటీలు ఇతర ముఖ్యమైన ప్రాంతాలలో ఏర్పాటు చేసిన 19 ఎల్ఈడీ స్క్రీన్ లు, టివి సెట్ల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రివర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో జిల్లా వాసులు చూశారని ఆయన తెలిపారు. అదేవిధంగా జిల్లా కలెక్టరేట్ తో పాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పరిధిలో ప్రత్యక్ష ప్రసారం వీక్షించేందుకు జిల్లా యంత్రాంగం తగిన వసతులు ఏర్పాటు చేసిందన్నారు.కార్యక్రమంలో ఇన్చార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి కె.శ్రీరమణి, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బిగ్ స్క్రీన్ ల ద్వారా రాష్ట్ర మంత్రి మండలి ప్రమాణ స్వీకార మహోత్సవ వీక్షణం



కరప, విశ్వంవాయిస్ న్యూస్::
రాష్ట్ర మంత్రిమండలి ప్రమాణ స్వీకారం మహోత్సవం వీక్షించడానికి కరప మండలంలో ఆయా పంచాయితీలు, ప్రభుత్వ కార్యాలయాల్లో బిగ్ స్క్రీన్ లను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయ భవనానికి టీడీపీ, జనసేన, బీజేపీ రంగులైన పసుపు, కాషాయం, తెలుపు రంగుల విద్యుద్దీపాలతో ఎంపీడీఓ కె.అప్పారావు అలంకరింప చేశారు. బుధవారం జరిగిన రాష్ట్రమంత్రి వర్గ ప్రమాణ స్వీకారం వేడుకను కార్యాలయం సిబ్బంది, ఉపాధిపథకం సిబ్బందితో కల్సి ఎంపీడీఓ అప్పారావు, ఏఓ గుత్తుల భీమశంకరరావు, ఈఓపీర్డీ బీవి సత్య నారాయణ, ఏపీఓ జీవీ రమణకుమార్ ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించారు.

# ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార వీక్షులు 3,600 మందికి భోజన సౌకర్యం

## విజయనగరం, శ్రీకాకుళం వెళ్ళే వీక్షకులకు మాత్రమే అన్నవరం శ్రీసత్యదేవ జూ.కళాశాల భోజన వేదిక ఏర్పాట్లలో పెద్దాపురం రెవిన్యూ డివిజన్ సిబ్బంది బిజీ భోజనాలకు ప్రభుత్వ ఆదేశాలే ... నిధులింకా రాలేదు...





**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :**

2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి శాసనసభకు భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి కూటమి నుంచి అత్యధిక మంది ఎమ్మెల్యేలు ఎన్నిక కావడం చారిత్రాత్మకం కావడం ఒక ఎత్తు అయితే వారి ప్రమాణ స్వీకార మహోత్సవం కూడా అంతకంటే ఎక్కువ చారిత్రాత్మకంగా జరగడం చరిత్రలో లిఖించదగిన విషయం. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని వేదిక వద్ద నుంచి ప్రత్యక్షంగా వీక్షించే సౌకర్యం కల్పించాలనే సదుద్దేశంతో రాష్ట్రంలోని 23 జిల్లాల నుంచి ప్రజలను బస్సుల్లో రాజధానికి సురక్షితంగా తరలించడం, ప్రమాణ స్వీకారం పూర్తయ్యాక అంతే సురక్షితంగా తిరిగి వారి స్వగ్రామాలకు చేర్చడం మరో చారిత్రాత్మక అంశం. అయితే వీరందరికీ భోజన సౌకర్యం కల్పించడం మరొక ఎత్తు. ఈ భాధ్యతలను ఆయా జిల్లా పరిపాలనాధికారులకు ప్రభుత్వం అప్పగించింది. దీనిలో భాగంగానే పెద్దాపురం రెవిన్యూ డివిజన్ పరిధిలోని ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండల రెవిన్యూ అధికారులకు రాత్రి భోజన ఏర్పాటు భాధ్యతను జిల్లా కలెక్టర్ జె.నివాస్ అప్పగించారు. విజయవాడలో చంద్రబాబు మంత్రి వర్గం, ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం నుంచి శంఖవరం మండలం మీదుగా శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు తిరిగి వెళుతున్న 3,600 మంది బస్సు ప్రయాణికులకు రాత్రి భోజన సౌకర్యాలను కల్పించాలని శంఖవరం మండల రెవెన్యూ యంత్రాంగాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పెద్దాపురం ఆర్డీవో జె.సీతారామారావు ప్రత్యక్ష పర్యవేక్షణలో అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ మూర్తి జూనియర్ కళాశాల ప్రాంగణం వేదికగా మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ బస్వా రేవతి నేతృత్వంలో రెవెన్యూ శాఖ సీనియర్ అసిస్టెంట్ భైరవవజుల భాస్కర్ ప్రసాద్ సహకారంతో మొత్తం 3,600 మందికీ రాత్రి భోజనంగా బిర్యానీ ఆహార పొట్లాలను, నీళ్ళ సీసాలు, కాగితపు కంచాలు సరంజామాతో కూడిన ఫుడ్ పార్సిల్స్ ను సిద్ధం చేసి ప్రభుత్వ నిర్దేశించిన బస్సు ప్రయాణికుల జాబితా ప్రకారం అందిస్తున్నారు. మొత్తం 3,600 ఆహార పొట్లాలనూ అన్నవరంలోనే సిద్ధం చేసి 1,800 ఫుడ్ పార్సిల్ ను అన్నవరం కళాశాల ప్రాంగణంలో శ్రీకాకుళం జిల్లాకు తరలి వెళ్లిన 28 బస్సుల్లోని ప్రయాణీకులకు అందించారు. మిగతా 1,800 ఫుడ్ పార్సిల్సునూ విజయనగరం జిల్లాకు తరలి వెళ్ళిన 38 బస్సుల్లోని ప్రయాణీకులకు తునిలో పంపిణి చేసారు. అన్నవరంనకు కేటాయించిన బస్సుల వివరాలను అన్నవరం భోజన వేదికకూ, అలాగే తునికి కేటాయించిన బస్సుల వివరాలను తుని భోజన వేదికకూ, భోజన వేదికల లోకేషన్ల వివరలాను ఆయా బస్సులకూ బట్వాడా చేసారు. భోజనం ఏర్పాటుకు సంబంధించి కలెక్టర్ నుంచి ఉత్తర్వులే తప్ప ప్రస్తుతానికి నిధులు ఏమీ కూడా మంజూరు, విడుల కాలేదు. ఐనప్పటికీ ఏ లోటూ లేకుఃడా భోజన సదుపాయాలు కల్పించారు. బస్సు ప్రయాణికులు అందరికీ సక్రమంగా భోజన సదుపాయాన్ని కల్పించిన ఈ గొప్ప కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్తు అభివృద్ధి అధికారి విజయ్ కుమార్, మండల డిప్యూటీ తాహసిల్దార్లు పెదిరెడ్ల శ్రీనివాస్, మారే కార్తీక్, మండల ఈవోపీఆర్డీ. జయంతి వెంకటశివరామకృష్ణ, వీఆర్వోలు ముప్పిడి సత్యనారాయణ, ఉండ్రాసపు శ్రీనివాస్, తిరుమలనీడి సీతారామ్, వేల్పుల నరేష్, పోతుల రాజశేఖర్, వీఆర్ఏ. బండి ప్రసాద్ తదితరులు ఉదయం నుంచి రాత్రి భోజనాల పంపిణీ ముగిసే వరకూ నిర్విరామంగా తమ సేవలను అందించారు.

# భా.జ.పాలో చేరిన ఏలేశ్వరం వై.కా.పా.నేత పైలా బోస్

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :**



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం ఏలేశ్వరం నగర పంచాయతీకి చెందిన పైలా సుభాష్ చంద్రబోస్ పేరు అంటే తెలియని వారు జిల్లాలో ఉండరు. తెలుగు దేశం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ... ఇలా ఆయన ఏ పార్టీలో ఉన్నా ఈయన ఆ పార్టీకి వెయ్యేనుగుల బలమే కాని ఆ పార్టీకి ఈయన ఏమాత్రం బరువు కాదు. పార్టీని, పార్టీ నేతలను, పార్టీ శ్రేణులను కష్ట కాలంలో సైతం వ్యూహాత్మకంగా ఆయా సమస్యల నుంచి సునాయాసంగా గట్టెక్కించడంలో ధీటైన దిట్ట. అందుకే ఈయన ఏ పార్టీలోకి వెళ్ళాలనుకుంటే ఆ పార్టీలు ఈయన్ని కళ్ళకు అద్దుకుని మరీ సాదరంగా ఆహ్వానిస్తాయి. ఈ క్రమంలో సుభాష్ చంద్రబోస్ తాజాగా భారతీయ జనతా పార్టీ జాతీయ పార్టీలో చేరారు. ఎన్.డి.ఏ. కూటమి భాగస్వామ్య పార్టీయైన తెలుగు దేశం జాతీయ పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా విజయవాడలో బుధవారం ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం సాయంత్రం 4 గంటల సమయంలో సుభాష్ చంద్రబోస్ భారతీయ జనతా పార్టీలో చేరారు. స్థానికంగా ఉన్న రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి సమక్షంలో కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్ ప్రోత్సాహంతో పైలా సుభాష్ చంద్రబోస్ పార్టీలోకి చేరారు. ఈయనకు పార్టీ కండువాను కప్పి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ ప్రాధమిక సభ్యత్వాన్ని కూడా ఇచ్చారు. ఇటీవల ఎన్నికల సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి వరుపుల సత్యప్రభ నాయకత్వంతో విభేదించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన పైలా సుభాష్ చంద్రబోస్ ఎన్నికల ఫలితాలు అనంతరం ఆ పార్టీకి ప్రస్తుతం భవిష్యత్తు లేదన్న భావనతో కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం అనంతరం భారతీయ జనతా పార్టీలో చేరడం గమనార్హం. ఏ నాయకురాలితో సుభాష్ చంద్రబోస్ తొలుత విభేదించారో ఆ నాయకురాలు ప్రస్తుతం భారతీయ జనతా పార్టీతో కూడిన ఎన్.డి.ఏ. కూటమి తరపున ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కావడం విశేషం.

# చంద్రబాబు ప్రమాణస్వీకారం సందర్భంగా గోదావరి మాతకు సారే సమర్పణ

## రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చేదిద్దాలని ఆకాంక్ష

### గోదావరి నది మధ్యలో పడవలతో టిడిపి జనసేన బిజెపి జండాలతో విజయోత్సవాలు






**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా టిడిపి,జనసేన,బిజెపి కూటమి నాయకులు ప్రమాణ స్వీకారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ నాయకులు రాయి అప్పన్న ఆధ్వర్యంలో గోదావరి నదిలో పడవలు ఏర్పాటు చేసి వాటికి జెండాలు అలంకరించి కార్యకర్తలతో విజయోత్సవాలు,సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరి మాతకు పూజలు చేసి, పసుపు, కుంకుమ,గాజులు,చీరతో సారే సమర్పించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాడని విమర్శించారు. ఐదేళ్ల పాలనలో ఆయన రాష్ట్రాన్ని దివాలా తీయించారని పేర్కొన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా ఆయన పాలన చేశారని అన్నారు.ఎస్సీ ఎస్టీ బీసీలకు ఇవ్వవలసిన 27 పథకాలను తుంగలో తొక్కి ఆ నిధులను ఇతర పథకాలకు మళ్ళించారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆకాంక్షించారు. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించి నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిని యుద్ద ప్రాతిపదికన అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు ఎస్. సత్యనారాయణ,ఎం. శ్రీనివాస్, ప్రసాద్,భాషా , చుక్కల రామకృష్ణ,ఎస్. వాసు, కిరణ్ పార్వతీ సత్తిబాబు, 13 వ వార్డు సెక్రటరీ చింతాడ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని పాఠశాలలో విద్యార్థులకు విద్యా కానుక కిట్టు లో ఉన్న అన్ని వస్తువులు స్టాక్ పాయింట్ వద్ద సిద్ధంగా ఉన్నాయి



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

మండలంలో ఉన్న అన్ని పాఠశాలకు విద్యా కానుక తిట్లు సిద్ధంగా ఉన్నాయని మండల విద్యాశాఖ అధికారులు పి .రామలక్ష్మణమూర్తి, వై సూర్యనారాయణలు తెలిపారు. మండల కేంద్రమైన రాయవరం జడ్పి ఉన్నత పాఠశాలలో స్టాక్ పాయింట్ వద్ద ఎంఈఓ లు విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలలో ఉన్న విద్యార్థులకు విద్యా కానుక కిట్టు లో ఉన్న అన్ని వస్తువులు స్టాక్ పాయింట్ వద్ద సిద్ధంగా ఉన్నాయని, ప్రధానోపాధ్యాయులు ఈ కిట్లను తీసుకుని వెళ్లి పాఠశాలలు తెరిసిన వెంటనే విద్యార్థులకు అందజేయాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంఓ పి.రాంబాబు,సి ఆర్ పిలు,

# ఎన్ని అడ్డంకులు పెట్టిన ప్రమాణ స్వీకార మహోత్సవానికి చేరుకున్న పెనుముచ్చి సురేష్ బృందం



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:**

ఎన్డీయే కూటమి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ప్రమాణస్వీకారానికి తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు (ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్) పెనుముచ్చి సురేష్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్,నారా లోకేష్ , గోరంట్ల బుచ్చియ్యచౌదరి, ప్రమాణ స్వీకారానికి బయల్దేరారు.వెళ్ళే మార్గం మధ్యలో హనుమాన్ జంక్షన్ దగ్గర పోలీస్ వారు రోడ్డు కి అడ్డుగా భారీ గేట్స్ పెట్టి వెళ్లే వారిని వెళ్లకుండా ఆపుతుంటే వారితో పెనుముచ్చి సురేష్ పోలీస్ వారితో వాగ్వార్ధం మరియు తోపులాట రచ్చ రచ్చ జరిగింది.అనంతరం ప్రమాణ స్వీకార మహోత్సవానికి కాలినడకన చేరుకుని పాల్గొనడం జరిగింది.




# మండల కార్యాలయంలో మంత్రివర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని వీక్షించిన అధికారులు



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

మండల పరిషత్ కార్యాలయంలో మంత్రివర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని అధికారులు వీక్షించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు, ఆయన మంత్రివర్గ సహచరుల ప్రమాణ స్వీకారోత్సవాన్ని మండల స్థాయి అధికారులు వీక్షించారు. మండల పరిషత్ సమావేశపు హాల్లో ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేశారు. అన్ని శాఖల అధికారులు కార్యాలయం సిబ్బంది ప్రమాణ స్వీకారోత్సవాన్ని వీక్షించారు. ఈ వీక్షణా కార్యక్రమంలో ఎంపీడీవో కె వెంకటలక్ష్మి తహసీల్దార్ ఆర్వి కృష్ణారావు, సర్వశిక్షా ఏఎంఓ పి.రాంబాబు, ఎంఈఓ లు పి. రామ లక్ష్మణ మూర్తి, వై. సూర్యనారాయణ, వ్యవసాయాధికారి కె. ప్రభాకర్, హౌసింగ్ ఏఈ కే శ్రీనివాసరెడ్డి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో జె. సుధారాణి, ఈఓ పి ఆర్ డి ఎం. శ్రీనివాసరావు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది డి. శ్రీనివాస్ ,కే మల్లికార్జునరావు, టి వరప్రసాద్, సందీప్ రెడ్డి, వివిధ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# కువైట్‌లో భారీ అగ్నిప్రమాదం మృతుల్లో భారతీయులు



**కువైట్ ,విశ్వం వాయిస్ న్యూస్:**

ఇందులో ప్రధానంగా కేరళ, తమిళనాడు, ఉత్తరప్రదేశ్ కు చెందినవారు ఉన్నారని అంటున్నారు. కువైట్ లో భారీ అగ్నిప్రమాదం... మృతుల్లో భాతీయులు! కువైట్ లో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో 41 మంది మరణించగా.. మరో 50 మందికిపైగా తీవ్ర గాయాలపాలైనట్లు తెలుస్తుంది. ఇలా మృతి చెందినవారితో పాటు, గాయపడినవారిలోనూ ఎక్కువమంది భారతీయులు ఉన్నారని చెబుతున్నారు. ఇందులో ప్రధానంగా కేరళ, తమిళనాడు, ఉత్తరప్రదేశ్ కు చెందినవారు ఉన్నారని అంటున్నారు. అవును... కువైట్ లోని ఓ ఆరు అంతస్తుల బిల్డింగ్ లో బుధవారం ఉదయం భారీ అగ్నిప్రమాదం జరిగినట్లు స్థానిక మీడియా తెలిపింది. అయితే... ఈ ప్రమాదానికి గల కారణాలు మాత్రం వెల్లడించలేదు. అయితే ప్రస్తుతానికి మంటలు మాత్రం అదుపులోకి వచ్చినట్లు తెల్లుస్తుంది. ఈ సందర్భంగా ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తులు ఆదేశించారు ఆ దేశ ఉప ప్రధాని ఫహాద్ యూసఫ్ అల్ సబా.

# చంద్రబాబు టీమ్ ఇదే కొత్త మంత్రుల వివరాలు

*విజయవాడ: ఆంధ్రప్రదేశ్లో నూతన ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ మంత్రిగా ప్రమాణం చేశారు. కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లిలో అట్టహాసంగా ఈ వేడుక జరిగింది. వీరిద్దరితో పాటు మరో 23 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. వీరిలో తెదేపా నుంచి 20 మంది ఉండగా.. జనసేన నుంచి ముగ్గురు, భాజపా నుంచి ఒకరు చొప్పున ఉన్నారు. సగానికిపైగా కొత్తవారికే అవకాశం దక్కింది. ముగ్గురు మహిళలకు చోటు కల్పించారు. బీసీలు ఎనిమిది మంది, ఎస్సీలు ఇద్దరు, ఎస్టీ ఒకరు, ముస్లిం మైనారిటీల నుంచి ఒకరికి, వైశ్య సామాజికవర్గం నుంచి ఒకరికి అవకాశం ఇచ్చారు. నలుగురు కాపులు, నలుగురు కమ్మ, ముగ్గురు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతలకు మంత్రి పదవులు దక్కాయి.*

## కొణిదెల పవన్ కల్యాణ్ అను నేను



నియోజకవర్గం: పిఠాపురం
వయసు: 56 ఏళ్లు
విద్యార్హత: ఇంటర్మీడియట్
రాజకీయ అనుభవం: 2008లో రాజకీయాల్లోకి వచ్చారు. సోదరుడు మెగాస్టార్ చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీలో యువ విభాగం అధ్యక్షుడిగా వ్యవహరించారు. 2014లో జనసేన పార్టీని స్థాపించారు. అప్పటి ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండి.. భాజపా, తెదేపాకు మద్దతు పలికి కూటమి అధికారంలోకి రావడంలో కీలకంగా వ్యవ హరించారు. తెదేపాతో పొత్తు పెట్టుకుంటు న్నట్లు ప్రకటించి అండగా నిలిచారు. 2024 ఎన్నికల్లో ఎన్డీయే కూటమిలో భాగంగా పోటీ చేసిన 21 అసెంబ్లీ, 2 పార్లమెంట్ స్థానాలన్నింటిలోనూ జనసేనకు రికార్డు విజయాన్ని అందించారు.
వ్యక్తిగత వివరాలు: సోదరులు - చిరంజీవి, నాగబాబు, భార్య అన్నా లెజినోవా, పిల్లలు : నందన్, ఆద్య, మార్క్ శంకర్ పవనోవిచ్, పొలెనా అంజనా పవనోవా

## నారా లోకేశ్ అను నేను



నియోజకవర్గం: మంగళగిరి (గుంటూరు జిల్లా)
వయసు: 41 ఏళ్లు
విద్యార్హత: స్టాన్ఫోర్డ్ యూనివర్సిటీ నుంచి ఎంబీఏ
రాజకీయ అనుభవం: తండ్రి చంద్రబాబు అడుగుజాడల్లో రాజకీయాల్లోకి అడుగుపెట్టిన లోకేశ్ తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తు న్నారు. ఏపీలో ఐటీ కంపెనీల స్థాపనకు కృషి చేశారు. 2019 ఎన్నికల్లో మంగళగిరి నుంచి పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు. 2023 జనవరిలో యువగళం పాదయాత్ర చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా 4వేల కిలోమీటర్లకు పైగా పాదయాత్ర నిర్వహించి ప్రజల కష్టాలు విన్నారు. తాజా ఎన్నికల్లో మంగళగిరి నుంచి పోటీ చేసి 91వేలకు పైగా మెజార్టీతో ఘన విజయం సాధించారు.
వ్యక్తిగత వివరాలు: తండ్రి : నారా చంద్రబాబు నాయుడు
తల్లి : భువనేశ్వరి (హెరిటేజ్ సంస్థ ఎండీ)
భార్య : బ్రాహ్మణి (హెరిటేజ్ డైరెక్టర్)
కుమారుడు : దేవాన్ష్

## కింజరాపు అచ్చెన్నాయుడు అను నేను



నియోజకవర్గం: టెక్కలి
వయసు: 54 ఏళ్లు
విద్యార్హత: డిగ్రీ (బీఎస్సీ)
రాజకీయ అనుభవం: 1995 లో హరిశ్చంద్రపురం ఎమ్మెల్యేగా తొలి సారి ఎన్నికైన అచ్చెన్నాయుడు 1999, 2004 ఎన్నికల్లోనూ గెలుపొందారు. 2009 నియోజకవర్గాల పునర్విభజన నేపథ్యంలో టెక్కలి నుంచి పోటీచేసి ఓడిపోయారు. ఆ తర్వాత 2014లో అదే సీటు నుంచి గెలుపొంది ఐదేళ్లపాటు మంత్రిగా పనిచేశారు. 2019 ఎన్నికల్లో గెలిచినప్పటికీ పార్టీ అధికారం కోల్పోవడంతో శాసనసభాపక్ష ఉపనేతగా వ్యవహరించారు. 2021లో పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులయ్యారు. తాజా ఎన్నికల్లో 34వేల పైచీలుకు ఓట్లతో గెలుపొందారు.
వ్యక్తిగత వివరాలు: సోదరుడు దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడు (మాజీ మంత్రి)
భార్య : విజయ మాధవిబీ కుమారులు కృష్ణమోహన్ నాయుడు, తనూజ్

## కొల్లు రవీంద్ర అను నేను



నియోజకవర్గం: మచిలీపట్నం
వయసు: 51 ఏళ్లు
విద్యార్హత: బీఏ, ఎల్ఎల్బీ
రాజకీయ అనుభవం: ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పనిచేసిన దివంగత నేత ఎన్. నరసింహారావు అల్లుడైన రవీంద్ర ఆయన వారసునిగా 2005లో రాజకీయాల్లోకి ప్రవేశించారు. తెదేపా డివిజన్ అధ్యక్షుడిగా, 2007లో తెలుగుయువత జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. 2015 నుంచి కొల్లు ఫౌండేషన్ ద్వారా సేవాకార్యక్రమాలు, అన్న క్యాంటీన్ల ద్వారా అన్నదానం కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం పొలిట్ బ్యూరో సభ్యుడిగా, పార్టీ బీసీ సాధికార రాష్ట్ర కన్వీనర్, బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. 2014లో చంద్రబాబు హయాంలో ఎక్సైజ్, చేనేత, బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేశారు. గత ఎన్నికల్లో ఓటమిపాలైనా.. తాజాగా మచిలీపట్నం నుంచి భారీ మెజార్టీతో గెలిచారు.
వ్యక్తిగత వివరాలు : భార్య : నీలిమ
కుమారులు : పునీత్ చంద్ర, నవీన్

## నాదెండ్ల మనోహర్ అను నేను



నియోజకవర్గం: తెనాలి
వయసు: 60 ఏళు
విద్యార్హత: ఉస్మానియా విశ్వ విద్యాలయం నుంచి ఎంబీఏ
రాజకీయ అనుభవం: 2004లో తెనాలి నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున శాసనసభకు ఎన్నికయ్యారు. 2009లో రెండోసారి విజయం సాధించి ఉమ్మడి రాష్ట్ర శాసనసభలో డిప్యూటీ స్పీకర్గా పని చేశారు. 2011లో శాసనసభ స్పీకర్ ఎన్నికై 2014 వరకు ఆ పదవిలో కొనసాగారు. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన మనోహర్ ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత 2018లో జనసేనలో చేరారు. ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ గా ఉన్నారు. 2019 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. 2024లో జనసేన అభ్యర్థిగా బరిలోకి దిగి 50 వేల ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఇప్పుడు రాష్ట్ర మంత్రిగా మొదటిసారి అవకాశం దక్కించుకున్నారు.
వ్యక్తిగత వివరాలు: తండ్రి- నాదెండ్ల భాస్కరరావు (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం)
భార్య : మనోహరంబీ కుమారులు- మిథుల్, లలిత్

## డాక్టర్ పొంగూరు నారాయణ అను నేను



నియోజకవర్గం: తెనాలి
వయసు: 60 ఏళు
విద్యార్హత: ఉస్మానియా విశ్వ విద్యాలయం నుంచి ఎంబీఏ
రాజకీయ అనుభవం: 2004లో తెనాలి నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున శాసనసభకు ఎన్నికయ్యారు. 2009లో రెండోసారి విజయం సాధించి ఉమ్మడి రాష్ట్ర శాసనసభలో డిప్యూటీ స్పీకర్గా పని చేశారు. 2011లో శాసనసభ స్పీకర్ ఎన్నికై 2014 వరకు ఆ పదవిలో కొనసాగారు. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన మనోహర్ ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత 2018లో జనసేనలో చేరారు. ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ గా ఉన్నారు. 2019 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. 2024లో జనసేన అభ్యర్థిగా బరిలోకి దిగి 50 వేల ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఇప్పుడు రాష్ట్ర మంత్రిగా మొదటిసారి అవకాశం దక్కించుకున్నారు.
వ్యక్తిగత వివరాలు: తండ్రి- నాదెండ్ల భాస్కరరావు (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం)
భార్య : మనోహరంబీ కుమారులు- మిథుల్, లలిత్

## అనిత వంగలపూడి అను నేను



నియోజకవర్గం: పాయకరావుపేట
వయసు: 45 ఏళ్లు
విద్యార్హత: ఆంధ్రా యూనివర్సిటీ నుంచి మాస్టర్స్ ఆఫ్ ఆర్ట్స్ లిటరేచర్, అంబేడ్కర్ యూనివర్సిటీ నుంచి మాస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్
రాజకీయ అనుభవం: ఉమ్మడి విశాఖ జిల్లా రాజవరంలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూనే అనిత రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 2014 ఎన్నికల్లో తొలిసారి పాయకరావుపేట నుంచి పోటీ చేసి విజయం సాధించారు. గత ఎన్నికల్లో కొవ్వూరు నుంచి ఓటమిపాలైన తర్వాత ఏపీ తెదేపా మహిళా విభాగం అధ్యక్షురాలిగా పనిచేశారు. ప్రస్తుతం తెదేపా పొలిట్ బ్యూరో సభ్యురాలిగా ఉన్నారు. తాజా ఎన్నికల్లో పాయకరావుపేట నుంచి మరోసారి గెలుపొంది.. ఇప్పుడు మంత్రివర్గంలో చోటు దక్కించుకున్నారు.

## నిమ్మల రామానాయుడు అను నేను



నియోజకవర్గం: పాలకొల్లు (పశ్చిమ గోదావరి జిల్లా)
వయసు: 55 ఏళ్లు
విద్యార్హత: ఎంఏ, ఎంఫిల్, పీహెచ్
రాజకీయ అనుభవం: జిల్లా, రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న రామానాయుడు.. పాలకొల్లును తెదేపాకు కంచు కోటగా మార్చారు. తెలుగుదేశం పార్టీ తరఫున వరుసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 2019లో రాష్ట్రంలో వైకాపాకు అత్యధిక స్థానాలు దక్కినప్పటికీ నిమ్మల 17వేల మెజార్టీతో విజయం సాధించారు. తాజా ఎన్నికల్లోనూ నియోజకవర్గంలో 70 శాతం మంది ఓటింగ్ సాధించి.. జిల్లాలోనే అత్యధిక ప్రజాదరణ ఉన్న నేతగా గుర్తింపు పొందారు. వ్యక్తిగత వివరాలు: వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన రామానాయుడు కొంతకాలం నరసాపురం వైఎన్ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేశారు.

## పయ్యావుల కేశవ్ అను నేను



నియోజకవర్గం: ఉరవకొండ (అనంతపురం)
రాజకీయ అనుభవం: పయ్యావుల కేశవ్ దాదాపు 30 ఏళ్ల కిందట రాజకీయ ఆరంగేట్రం చేశారు. 1994లో ఎన్టీఆర్ పిలుపుతో ఉరవకొండ నియోజకవర్గం నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి, తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1994, 2004, 2009, 2019లో ఎమ్మెల్యేగా పని చేశారు. 2015 నుంచి 2019 వరకు స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీగా పని చేశారు. ఇప్పుడు ఐదోసారి తెదేపా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2019 ఎన్నికల్లో ఫ్యాన్ గాలిని తట్టుకొని ఉరవకొండ నుంచి పయ్యావుల కేశవ్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో ఆయనకు తెదేపా అధినేత ప్రజాపద్దుల కమిటీ ఛైర్మన్ అవకాశం కల్పించారు. రాజకీయంగా సుదీర్ఘ అనుభవం ఉన్నా, ఇప్పటివరకూ మంత్రిగా అవకాశం రాలేదు. ఎట్టకేలకు మొదటిసారిగా మంత్రి బాధ్యతలు చేపట్టబోతున్నారు.

## గుమ్మిడి సంధ్యారాణి అను నేను



నియోజకవర్గం: నెల్లూరు నగరం
వయసు: 68 ఏళ్లు
విద్యార్హత: ఎమ్మెస్సీ, పీహెచ్, 1977లో స్టాటిస్టిక్స్ లో బంగారు పతకం సాధించారు.
రాజకీయ అనుభవం: ఆసియాలోనే అతిపెద్ద విద్యాసంస్థను ఏర్పాటు చేసిన విద్యావేత్త నారాయణ నెల్లూరులోని వి.ఆర్ కాలేజీలో పార్ట్ టైం లెక్చరర్ గా పనిచేశారు. 1979లో ఓ చిన్న అద్దె గదిలో నారాయణ ట్యూషన్ సెంటర్ను మొదలు పెట్టారు. అదే నారాయణ విద్యాసంస్థలుగా 14 రాష్ట్రాల్లో 4 లక్షల మందికి పైగా విద్యార్థులకు విద్యను అందిస్తోంది. 1998లో చంద్రబాబుతో పరిచయం డాక్టర్ నారాయణను రాజకీయాల వైపు తిప్పింది. తొలుత టీడీపీ సర్వే విభాగానికి పనిచేసి.. క్రమంగా క్రియాశీల రాజకీయాల్లోకి వచ్చారు. 2014లో చంద్రబాబు హయాంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి, అర్బన్ హౌసింగ్ శాఖల మంత్రిగా చేశారు. నెల్లూరు నారాయణ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో రోజుకు దాదాపు 13 వందల మంది నిరుపేద రోగులకు ఉచితంగా వైద్య సేవలందిస్తున్నారు.

## అనగాని సత్యప్రసాద్ అను నేను



నియోజకవర్గం: రేపల్లె (బాపట్ల జిల్లా)
వయసు: 52
విద్యార్హత: డిగ్రీ
రాజకీయ అనుభవం: 2009లో తెదేపాలో చేరి రాజకీయాల్లోకి అడుగుపె ట్టారు. ఆ ఎన్నికల్లో రేపల్లె నుంచి పోటీ చేసి మోపిదేవి వెంకట రమణ చేతిలో ఓడిపోయారు. 2014, 2019లో ఇదే స్థానం నుంచి పోటీ చేసి మోపిదేవిని ఓడించారు. తాజా ఎన్నికల్లో వరుసగా మూడోసారి గెలిచి.. ఇప్పుడు చంద్రబాబు మంత్రివర్గంలో స్థానం పొందారు.

## డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అను నేను



నియోజకవర్గం: కొండపి (ప్రకాశం జిల్లా)
వయసు: 54
విద్యార్హత: ఎంబీబీఎస్
రాజకీయ అనుభవం: కొండపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యునిగా పనిచేసిన వీరాంజనేయ స్వామి.. దామచర్ల ఆంజనేయులు కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి వచ్చారు. 2014లో తొలిసారి కొండపి స్థానం నుంచి విజయం సాధించారు. అదే నియోజకవర్గం నుంచి వరుసగా మూడు సార్లు గెలిచారు. 2014-19 మధ్య టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యుడిగా పనిచేశారు. 2019-24 వరకు తెలుగుదేశం శాసన సభాపక్షానికి విప్ల వ్యవహరించారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శిగానూ పనిచేశారు.

## గొట్టిపాటి రవికుమార్ అను నేను



నియోజకవర్గం: అద్దంకి (బాపట్ల జిల్లా)
వయసు: 48
విద్యార్హత: ఇంజినీరింగ్
రాజకీయ అనుభవం: గ్రానైట్ వ్యాపారి అయిన గొట్టిపాటి 2004లో ప్రకాశం జిల్లా మార్టూరు నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. 2009 నియోజకవర్గాల పునర్విభజనలో మార్టూరు రద్దవ్వడంతో అద్దంకికి మారి అక్కడి నుంచి విజయం సాధించారు. 2014లో వైకాపా అభ్యర్థిగా పోటీ చేసి మరోసారి ఎమ్మెల్యే అయ్యారు. 2016లో తెదేపాలో చేరి 2019, 2024 ఎన్నికల్లో గెలిచారు. వైకాపా హయాంలో తీవ్రంగా ఇబ్బంది పడిన వారిలో గొట్టిపాటి రవి ఒకరు. ఆయన వ్యాపారాల్ని గత ప్రభుత్వం దారుణంగా దెబ్బతీసింది. ఇప్పుడు చంద్రబాబు మంత్రివర్గంలో చోటు దక్కడంతో తొలిసారి మంత్రి అవుతున్నారు.

## కందుల దుర్గేశ్ అను నేను



నియోజకవర్గం: నిడదవోలు
రాజకీయ అనుభవం: కాంగ్రెస్ నుంచి రాజకీయ అరంగేట్రం చేసిన దుర్గేశ్... వివిధ హెూదాల్లో పనిచేసి ఎమ్మెల్సీ అయ్యారు. తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేశారు. 2014 ఎన్నికల్లో రాజమహేంద్ర వరం లోక్సభ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగి ఓటమి పాలయ్యారు. 2018 ఆగస్టు 30న జనసేనలో చేరిన దుర్గేశ్.. 2019 శాసనసభ ఎన్నికల్లో రాజమహేంద్రవరం గ్రామీణం నుంచి పోటీచేసి ఓటమి పాలయ్యారు. తాజా ఎన్నికల్లో నిడదవోలు నుంచి నెగ్గి మంత్రి వర్గంలో స్థానం సంపాదించుకున్నారు.

## బీసీ జనార్ధనరెడ్డి అను నేను



నియోజకవర్గం: బనగానపల్లి (నంద్యాల జిల్లా)
వయసు: 55
విద్యార్హత: 8వ తరగతి
రాజకీయ అనుభవం: 2014లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2019లో ఓటమిపాలైన ఆయన.. తాజా ఎన్నికల్లో బనగానపల్లి నుంచి 25 వేలకు పైగా ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.
వ్యక్తిగత వివరాలు:
భార్య ఇందిరమ్మ, సంతానం కుమారుడు, ఇద్దరు కుమార్తెలు

## టీజీ భరత్ అను నేను



నియోజకవర్గం : కర్నూలు (కర్నూలు జిల్లా)
వయసు: 48
విద్యార్హత: యూకేలో ఎంబీఏ
రాజకీయ అనుభవం: తండ్రి టీజీ వెంకటేశ్ వారస త్వంతో రాజకీయాల్లోకి వచ్చిన భరత్ 2019 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. అయినా నిరాశ చెందక పట్టుదలతో నిరంతరం జనంలో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుని ముందుకు సాగారు. తాజా ఎన్నికల్లో గెలిచి తొలిసారి శాసనసభలో అడుగు పెడుతున్నారు.
వ్యక్తిగత వివరాలు:
తల్లిదండ్రులు : టీజీ వెంకటేశ్, స్వరాజ్యలక్ష్మి (మాజీ మంత్రి, మాజీ రాజ్యసభ సభ్యులు),
భార్య : శిల్ప
సంతానం : కుమార్తె, కుమారుడు

## ఎస్. సవిత అను నేను



నియోజకవర్గం: పెనుకొండ (శ్రీసత్యసాయి జిల్లా)
రాజకీయ అనుభవం: సవిత తండ్రి ఎస్ రామచంద్రారెడ్డి అప్పట్లో ఎంపీగా, మంత్రిగా పనిచేశారు. ఆయన వారసురాలిగా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన సవిత తాజా ఎన్నికల్లో తొలిసారి పోటీ చేశారు. వైకాపా ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న ఉషశ్రీచరణ్ పై 33 వేల మెజార్టీతో విజయం సాధించారు. తండ్రి పేరుతో ఎస్ఆర్ఆర్ ఛారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 2017-19 వరకు రాష్ట్ర కురుబ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్పర్సన్ గా పనిచేశారు. పెనుకొండ పట్టణంలో కొన్నేళ్లుగా అన్న క్యాంటీన్ నిర్వహిస్తూ రూ.5 భోజనం అందిస్తున్నారు. నాలుగేళ్ల నుంచి మైనార్టీలకు రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్నారు. రాష్ట్రంలో కురుబ సామాజికవర్గం నుంచి సవిత ఒక్కరే ఎమ్మెల్యేగా గెలుపొందారు.

## వాసంశెట్టి సుభాష్ అను నేను



నియోజకవర్గం: రామచంద్రపురం
విద్యార్హత: బీఎస్సీ, ఎల్ఎల్బీ
రాజకీయ అనుభవం: శెట్టి బలిజ సామాజికవర్గానికి చెందిన సుభాష్ తాత సత్తిరాజు.. తండ్రి సత్యం చెరు రెండుదఫాలు చొప్పున అమలాపురం మున్సిపల్ కౌన్సిలర్లుగా పనిచేశారు. తల్లి కృష్ణకుమారి ప్రస్తుతం కౌన్సిలర్.. ఎస్ఎఫ్ స్వచ్ఛంద సంస్థ సేవా కార్యక్రమాల ద్వారా శెట్టిబలిజ సామాజికవర్గంలో సుభాష్ పట్టు సాధించారు. వైకాపా రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శిగా పనిచేశారు. అమలాపురం అల్లర్ల ఘటన తర్వాత వైకాపా నాయకులతో విభేదాలు రావడంతో తెదేపాలో చేరారు. తాజా ఎన్నికల్లో తెదేపా అభ్యర్థిగా రామచంద్రపురం నుంచి ఎమ్మెల్యేగా నెగ్గారు.
వ్యక్తిగత వివరాలు:
భార్య : లక్ష్మీ సునీత
కవల పిల్లలు- సత్య దివిత, సత్య దీక్షిత

## కొండపల్లి శ్రీనివాస్ అను నేను



నియోజకవర్గం: గజపతినగరం (విజయనగరం జిల్లా)
వయసు: 42
విద్యార్హత: కంప్యూటర్ సైన్స్ లో మాస్టర్స్ డిగ్రీ
రాజకీయ అనుభవం: కొండపల్లి కుటుంబానికి రాజకీయ నేపథ్యం ఉంది. తాత పైడి తల్లినాయుడు మూడుసార్లు బొబ్బిలి పార్లమెంట్ సభ్యుడిగా గెలిచారు. తండ్రి కొండలరావు మండల పరిషత్ అధ్యక్షుడిగా వ్యవహరించారు. సాఫ్ట్వేర్ ఇంజినీర్ గా పనిచేసిన శ్రీనివాస్ సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. ఈ ఎన్నికల్లో అనూహ్యంగా తెరపైకి వచ్చిన ఆయన తెదేపా అభ్యర్థిగా పోటీ చేసి.. మంత్రి బొత్స సత్యనారాయణ సోదరుడు బొత్స అప్పల నర్సయ్యపై 24,302 ఓట్ల మెజార్టీతో విజయదుందుభి మోగించారు.

## ఎన్ఎండీ ఫరూక్ అను నేను



నియోజకవర్గం: నంద్యాల (నంద్యాల జిల్లా )
వయసు: 74
విద్యార్హత: పీయూసీ
రాజకీయ అనుభవం: 1981లో నంద్యాల మున్సిపల్ కౌన్సిలర్ రాజకీయ జీవితం ప్రారంభించారు. 1985లో తొలిసారి నంద్యాల ఎమ్మెల్యేగా గెలుపొంది.. అప్పట్లో చక్కెర పరిశ్రమ మంత్రిగా పనిచేశారు. 1994లో రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికై డిప్యూటీ స్పీకర్ గా బాధ్యతలు నిర్వర్తించారు. 1999లో మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొంది, మున్సిపల్ శాఖ, విద్యాశాఖ, ఉర్దూ అకాడమీ మంత్రిగా పనిచేశారు. 2017లో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 2017-18లో శాసనమండలి ఛైర్మన్ గా బాధ్యతలు నిర్వర్తించారు. 2018-19 మధ్య ఆరోగ్యశాఖ, మైనార్టీ శాఖల మంత్రిగా వ్యవహరించారు.
వ్యక్తిగత వివరాలు:
భార్య : షాహినాజ్ బేగంబీ
సంతానం: ఐదుగురు కుమారులు

## ఆనం రామనారాయణ రెడ్డి అను నేను




నియోజకవర్గం: ఆత్మకూరు
వయసు: 72
విద్యార్హత: బీకాం, బీఎల్
రాజకీయ అనుభవం: 1983లో నెల్లూరు అసెంబ్లీ ఎన్నికల్లో కేవీ ఎస్ రెడ్డిపై తెదేపా అభ్యర్థిగా విజయం సాధించారు. 1984లో రాష్ట్ర క్రీడామండలి చైర్మన్ గా నియమితులయ్యారు. 1985లో రాపూరు అసెంబ్లీ ఎన్నికల్లో తెదేపా తరఫున గెలుపొంది ఆర్ అండ్ బీ మంత్రిగా పనిచేశారు. 1989 రాపూరు నుంచి ఓడిపోయి.. 1990లో ఏపీ వ్యాయామ ఉపాధ్యాయ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టారు. 1991లో కాంగ్రెస్ పార్టీలో చేరి 1999లో, 2004లోనూ రాపూరు నుంచి మళ్లీ వరుసగా గెలుపొందారు. రాష్ట్ర సమాచార టూరిజం శాఖ మంత్రిగా పనిచేశారు. 2009 ఎన్నికల్లో ఆత్మకూరు నుంచి గెలిచి మున్సిపల్ మంత్రిగా వ్యవహరించారు. మాజీ సీఎంలు రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి మంత్రి వర్గంలోనూ పనిచేశారు.
వ్యక్తిగత వివరాలు: కుటుంబంలో ఏసీ సుబ్బారెడ్డి, ఆనం వెంకటరెడ్డి, ఆనం సంజీవరెడ్డి మంత్రులుగా వ్యవహరించారు.

## మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అను నేను



నియోజకవర్గం: రాయచోటి (అన్నమయ్య జిల్లా)
వయసు: 43
విద్యార్హత: బీడీఎస్
రాజకీయ అనుభవం: ఈయన తండ్రి దివంగత ఎమ్మెల్యే మండిపల్లి నాగిరెడ్డి రాయచోటి ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు గెలుపొందారు. రాంప్రసాద్ రెడ్డి పెద్దనాన్న కుమారుడు మండిపల్లి నారాయణరెడ్డి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేశారు. సమైక్యాంధ్ర పార్టీ తరఫున రాంప్రసాద్ రెడ్డి రాయచోటి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి చెందారు. 2023 డిసెంబర్ లో తెదేపాలో చేరారు. ఇటీవలి ఎన్నికల్లో వైకాపాకు గట్టి పట్టున్న రాయచోటిలో 2495 ఓట్ల మెజార్టీతో గడికోట శ్రీకాంత్ రెడ్డిని ఓడించారు.
వ్యక్తిగత వివరాలు: తండ్రి దివంగత మండిపల్లి నాగిరెడ్డి మాజీ ఎమ్మెల్యే. తల్లి సుశీలమ్మ చిన్నమండ్యం మండలం ఎంపీపీగా పనిచేశారు.
భార్య : హరిత సంతానం : నిశ్చల్ నాగిరెడ్డి, నాగ

## కొలుసు పార్థసారథి అను నేను



నియోజకవర్గం: నూజివీడు (ఏలూరు జిల్లా)
వయసు: 59
రాజకీయ అనుభవం: ఈయనది రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం. తండ్రి కొలుసు పెద్దారెడ్డయ్య మచిలీపట్నం లోక్సభ నుంచి రెండు సార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. తండ్రి వారసత్వంగా రాజకీయాల్లోకి వచ్చిన ఆయన 2004లో తొలుత ఉయ్యూరు నియోజకవర్గం నుంచి గెలుపొందారు. ఆ తర్వాత 2009, 2019లో పెనమలూరు నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మంత్రిగా పనిచేశారు. ఎన్నికలకు కొద్ది నెలల ముందే తెదేపాలో చేరి నూజివీడు నుంచి గెలుపొందారు.

## సత్యకుమార్ యాదవ్ అను నేను



నియోజకవర్గం: ధర్మవరం
వయసు: 53
విద్యార్హత: ఎంఏ (పొలిటికల్ సైన్స్)
రాజకీయ అనుభవం: విద్యార్థి దశలోనే రాజకీయాలపై ఆసక్తి పెంచుకు న్నారు. మదనపల్లెలో చదువుకుంటున్న సమయంలో ఏబీవీపీ తరఫున కళాశాల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడి వద్ద కొంతకాలం వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేశారు. సత్యకుమార్ సేవలను గుర్తించిన భాజపా 2018లో జాతీయ కార్యదర్శిగా నియమించింది. ప్రస్తుతం ఆయన ఉత్తరప్రదేశ్ రాష్ట్ర పార్టీ వ్యవహారాల సహ ఇన్ఛార్జిగా, అండమాన్ నికోబార్ ఇన్ఛార్జిగా కొనసాగుతున్నారు.

# హీటెక్కిస్తున్న తెలుగమ్మాయి



నాగ చైతన్య జోష్ సినిమాలో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా కెరియర్ స్టార్ట్ చేసిన శ్రేయా ధన్వంతరి సందీప్ కిషన్ స్నేహగీతం సినిమాలో ఒక హీరోయిన్ గా నటించింది. ఈ పేరు ఆడియన్స్ కి పెద్దగా తెలియకపోవచ్చు. కానీ టాలీవుడ్ లోనే నటిగా కెరియర్ స్టార్ట్ చేసి ప్రస్తుతం బాలీవుడ్ ఇండస్ట్రీలో సినిమాలు, వెబ్ సిరీస్ లతో సత్తా చాటుతున్న అందాల భామ. నాగ చైతన్య జోష్ సినిమాలో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా కెరియర్ స్టార్ట్ చేసిన శ్రేయా ధన్వంతరి సందీప్ కిషన్ స్నేహగీతం సినిమాలో ఒక హీరోయిన్ గా నటించింది. ఆ తరువాత తెలుగులో చెప్పుకోదగ్గ అవకాశాలు రాలేదు. దీంతో ముంబై వెళ్ళిపోయిన ఈ బ్యూటీ అక్కడ మోడలింగ్ లో అడుగుపెట్టి సక్సెస్ అయ్యింది. తరువాత వై చీట్ ఇండియా అనే మూవీలో ఇమ్రాన్ హష్మికి జోడీగా శ్రేయా ధన్వంతరి నటించింది. తరువాత లూప్ లుపేట, చుప్, అన్ పాసెడ్ సినిమాలలో నటించింది. ప్రస్తుతం ఆమె చేసిన రెండు సినిమాలు రిలీజ్ కి సిద్ధం అవుతున్నాయి. మరో వైపు డిజిటల్ ఎంట్రీ ఇచ్చి ది ఫ్యామిలీ మెన్ వెబ్ సిరీస్ లో నటించింది. గత ఏడాది వచ్చిన దుల్కర్ లీడ్ రోల్ లో వచ్చిన గన్స్ అండ్ గులాబ్స్ వెబ్ సిరీస్ లో కూడా శ్రేయా ధన్వంతరి నటించింది. ఇదిలా ఉంటే ఈ బ్యూటీకి సినిమాలు, వెబ్ సిరీస్ ల ద్వారా నటిగా గుర్తింపు వస్తే సోషల్ మీడియాలో మాత్రం మరో ఫేమ్ సంపాదించింది. ఇన్ స్టాగ్రామ్ లో రెగ్యులర్ గా హాట్ హాట్ ఫోటోషూట్ లని శ్రేయా ధన్వంతరి షేర్ చేస్తూ ఉంటుంది. అందాల ప్రదర్శనలో పెద్దగా హద్దులు లేకుండా చేసే ఆమె గ్లామర్ షోకి విపరీతంగా ఫ్యాన్స్ ఉన్నారు. తాజాగా ఈ అమ్మడు విమెన్ ఫిట్ నెస్ ఇండియా మ్యాగజైన్ కవర్ పేజీ కోసం ప్రత్యేకంగా ఫోజులిచ్చింది. వైట్ కలర్ లాంగ్ ఫ్రాక్ ధరించి పెర్ఫెక్ట్ షేప్స్ తో హాట్ స్టిల్ లో శ్రేయా ధన్వంతరి మాయ చేస్తోంది. ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. విమెన్ ఫిట్ నెస్ మ్యాగజైన్ కవర్ పేజీపై పబ్లిష్ అయినా శ్రేయా ధన్వంతరి ఫోటోని ఇన్ స్టాగ్రామ్ లో ఆ సంస్థ షేర్ చేసింది. శ్రేయా ధన్వంతరి బయోని కూడా అందులో ప్రత్యేకంగా స్టోరీలా రాసుకొచ్చింది. ఈ ఫోటోని చూసిన తర్వాత బాలీవుడ్ లో చక్రం తిప్పుతున్న తెలుగమ్మాయిలని గుర్తు చేసుకుంటున్నారు. శ్రేయా తరహాలోనే శోభిత దూళిపాళ్ల కూడా బాలీవుడ్ లో వరుస సినిమాలు, వెబ్ సిరీస్ లు చేస్తూ సక్సెస్ అయ్యింది.

# అల్ట్రా స్టైలిష్ మోడ్‌లో గోపీచంద్



టాలీవుడ్ మ్యాచ్ స్టార్ గోపీచంద్.. ఫలితంతో సంబంధం లేకుండా వరుస సినిమాలు చేసుకుంటూ దూసుకుపోతున్న విషయం తెలిసిందే. కెరీర్ స్టార్టింగ్ లో విలన్ రోల్స్ లో కనిపించిన గోపీచంద్.. ఆ తర్వాత హీరోగా మారిపోయారు. యాక్షన్ హీరోగా మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. అయితే కొన్ని నెలలుగా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నప్పటికీ.. సాలిడ్ హిట్ ను మాత్రం అందుకోలేక పోతున్నారు ఈ టాల్ హీరో. ఇటీవల భీమా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు గోపీచంద్. భారీ అంచనాల మధ్య రిలీజైన ఆ చిత్రం నిరాశపరిచింది. దీంతో ఇప్పుడు తన నెక్స్ట్ మూవీ విశ్వంపై అంచనాలన్నీ పెట్టుకున్నారు. శ్రీను వైట్ల దర్శకత్వం వహిస్తున్న హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్ షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ లో శరవేగంగా జరుగుతోంది. కొన్ని రోజుల క్రితం ఈద్ సందర్భంగా మేకర్స్ రిలీజ్ చేసిన ఫస్ట్ స్ట్రైక్ లో గోపీచంద్ లైట్ గడ్డంతో, డార్క్ కళ్లద్దాలతో యమా స్టైలిష్ గా కనిపించారు. ఇప్పుడు విశ్వం మూవీ నుంచి గోపీచంద్ నయా లుక్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. నేడు గోపీచంద్ బర్త్ డే సందర్భంగా మేకర్స్ రిలీజ్ చేసిన స్పెషల్ పోస్టర్ ఆకట్టుకుంటోంది. బర్త్ డే విషెస్ తెలుపుతూ విడుదల చేసిన పోస్టర్ లో గోపీచంద్ వేరే లెవల్ లో ఉన్నారు. క్యాప్, స్పెక్ట్స్ పెట్టుకుని.. స్పోర్ట్స్ బైక్ డ్రైవ్ చేస్తూ స్టైలిష్ గా కనిపిస్తూ అలరిస్తున్నారు. దీంతో ఈ మూవీతో గోపీచంద్ కమ్ బ్యాక్ ఇవ్వడం పక్కాగా తెలుస్తోంది. అయితే దర్శకుడు శ్రీను వైట్ల... తన సినిమాల్లో హీరోలను కొత్తగా చూపిస్తారన్న విషయం తెలిసిందే. ఇప్పుడు విశ్వంలో గోపీచంద్ ను కూడా లైట్ గడ్డంతో అల్ట్రా స్టైలిష్ మోడ్ లో చూపించనున్నట్లు తెలుస్తోంది.



# రుహానీ అందాల విందు

చిలసౌ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ రుహానీ శర్మ. మొదటి సినిమాతో పద్దతైన తెలుగు అమ్మాయి అన్నట్లుగా కనిపించిన ఈ అమ్మడు ఆ తర్వాత తర్వాత జోరు పెంచింది, అందాల ఆరబోత ఫోటోలు షూట్స్ షేర్ చేయడంతో పాటు, గ్లామర్ పాత్రల్లో నటించి మెప్పించింది. సోషల్ మీడియాలో రెగ్యులర్ గా ఈ అమ్మడు ఫోటో షూట్స్ తో అందరి దృష్టిని ఆకర్షిస్తూ తన ఫాలోవర్స్ కి మరియు నెటిజన్స్ కి వినోదాల విందు అందిస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి కంట్రీ స్టైల్ ఫోటో షూట్ తో చూపు తిప్పుకోకుండా చేసింది. ఈ స్థాయి అందంను మేము ఊహించలేదు అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. తాజా ఫోటో షూట్ లో లంగా ఓణీ లో రుహానీ శర్మ తన నడుము అందాలను చూపిస్తూ నాభి అందాలతో కవ్విస్తుంది. ఈ స్థాయి అందంగా ఉన్నా కూడా పాపం రుహానీకి ఎందుకు ఆఫర్లు ఎక్కువ రావడం లేదు అంటూ కొందరు నెటిజన్స్ సోషల్ మీడియా ద్వారా ఈ అమ్మడి అందం గురించి ప్రశంసలు కురిపిస్తున్నారు. పక్కా పల్లెటూరు అమ్మాయిగా లంగా ఓణీ లో అందాలను చూపిస్తూ, అదే పల్లెటూరు తరహా హెయిర్ స్టైల్ తో రుహానీ భలే ఉందే అన్నట్లుగా నెటిజన్స్ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ స్థాయి అందాల విందు చేస్తే ముందు ముందు అయినా టాలీవుడ్ లో ఈ అమ్మడికి వరుస ఆఫర్లు వస్తాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

## పారిస్ ఒలింపిక్స్‌కు తెలంగాణ అమ్మాయి



పారిస్ ఒలింపిక్స్ క్రీడల్లో బరిలోకే దిగే భారత రైఫిల్, పిస్టల్ షూటింగ్ జట్టును జాతీయ రైఫిల్ సమాఖ్య (ఎన్ఆర్ఏఐ) మంగళవారం ప్రకటించింది. రెండు విభాగాలకు 15 మంది షూటర్లను ఎంపిక చేసింది. ఈ జాబితాలో తెలంగాణ అమ్మాయి ఇషా సింగ్ చోటు దక్కించుకుంది. మహిళల 25 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో పోటీపడనుంది. ఇటీవల నిర్వహించిన ట్రయల్స్‌లో కనబరిచిన ప్రదర్శన ఆధారంగా భారత జట్టును ఎంపిక చేశారు. ట్రయల్స్‌లో 19 ఏళ్ల ఇషా సింగ్ సత్తాచాటింది. ఈ హైదరాబాదీ గత ఆసియా క్రీడల్లో, ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణపతకాలు గెలిచిన విషయం తెలిసిందే. విశ్వక్రీడల్లోనూ మెరిసి పతకాన్ని ముద్దాడాలని భావిస్తోంది. కాగా, షాట్ గన్ విభాగంలోనే పాల్గొనే షూటర్ల ఎంపిక ఇంకా ఖరారు కాలేదు. ఇటలీలో ప్రపంచకప్ ముగిసిన తర్వాత షాట్‌గన్ జట్లను ప్రకటిస్తారు. కాగా పిస్టల్ విభాగంలో ఇషా సింగ్, శరబ్‌జ్యోత్ సింగ్, అర్జున్ చీమా, మను బాకర్, రిథమ్ సంగ్వాన్, అనీష్ బన్వల్ చోటు దక్కించుకున్నారు. అలాగే రైఫిల్ విభాగంలో సందీప్ సింగ్, అర్జున్ బబుతా, ఇలవేనిల్ వలరివన్, రమిత, సిఫ్త్‌కౌర్, అంజుమ్ మౌద్గిల్, ఐశ్వరీ తోమర్, స్వప్నిల్ జట్టులో స్థానం సంపాదించారు. స్టార్ షూటర్ మను బాకర్ పిస్టల్‌లో రెండు ఈవెంట్లలో బరిలోకి దిగనుంది. 10 మీటర్ల పిస్టల్, 25 మీటర్ల పిస్టల్ విభాగాల్లో పోటీ పడనుంది. ఇక సందీప్‌సింగ్, అర్జున్ బబుతా, ఇలవేనిల్, రమిత 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో పోటీపడనున్నారు. అలాగే 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్‌లో సిఫ్త్‌కౌర్ అంజుం మౌద్గిల్, ఐశ్వరీ తోమర్, స్వప్నిల్ కుస్లే పోటీలో ఉన్నారు. శరబ్‌జ్యోత్ సింగ్, అర్జున్ చీమా, రిథమ్ సాంగ్వాన్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లోబీ అనీష్ బన్వాల్, విజయ్‌వీర్ సిద్ధూ 25 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో పోటీలో ఉన్నారు.


# టీ20 వరల్డ్ కప్ లో శివమ్ దుబే పై వేటు



అంతర్జాతీయ టీ20 వరల్డ్ కప్‌లో భాగంగా బుధవారం యూఎస్ ఏ తో మ్యాచ్‌లో టీమ్ ఇండియా ఓ మార్పుతో బరిలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. పేలవ ప్రదర్శనతో తీవ్రంగా నిరాశపరుస్తున్న ఆల్‌రౌండర్ శివమ్ దూబేను జట్టు నుంచి తప్పించాలని మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్లు సమాచారం. ఆయన స్థానంలో వికెట్ కీపర్ సంజూ శాంసన్‌ను జట్టులోకి తీసుకుంటున్నట్లు వినికిడి. కాగా టి20 డబ్ల్యుసి ఎంపికైనప్పటి నుంచి శివమ్ దూబే ఫామ్ కోల్పోయి పరుగులు చేసేందుకు ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే.

# ఐపీఎల్ క్రికెటర్ భారీ మోసం

## రూ 6 కోట్లతో టీమ్ ఓనర్‌కు కుచ్చు టోపీ!



ఐపీఎల్ మాజీ క్రికెటర్, ఉత్తరాఖండ్ ప్లేయర్ రాబిన్ బిస్ట్‌పై పోలీస్ కేసు నమోదైంది. రాబిన్ బిస్ట్‌తో పాటు మరో ముగ్గురు తనను మోసం చేశారని, మాయ మాటలతో రూ. 6.10 కోట్లు కాజేశారని తమిళనాడు ప్రీమియర్ లీగ్(టీఎన్‌పీఎల్)లోని సేలెమ్ స్పార్టాన్స్ జట్టు ఓనర్ ఎమ్ సెల్వకుమార్ పోలీసులను ఆశ్రయించాడు. సేలెమ్ టీమ్ ఓనర్ ఫిర్యాదుతో చెన్నైలోని సీసీబీ-1 పోలీసులు మాజీ క్రికెటర్ రాబిన్ బిస్ట్‌తో పాటు అతని స్నేహితులు ఆకాశ్ సుమ్రా(మరో క్రికెటర్), సతీష్ కుమార్, నితిన్ ఖోఖర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఎఫ్ఐర్, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాబిన్ బిస్ట్, ఆకాశ్ సుమ్రాలు సెల్వకుమార్‌కు సతీష్ కుమార్, నితిన్ ఖోఖర్ అనే ఇద్దరి వ్యక్తులను పరిచయం చేశాడు. ఈ ఇద్దరికి వెస్టిండీస్ వేదికగా జరిగే కరేబియన్ ప్రీమియర్ లీగ్‌లో(సీపీఎల్)ని ఓ జట్టులో భాగస్వామ్యం ఉందని నమ్మించారు. ఆ జట్టులోని 25 శాతం వాటాను అమ్మాలనుకుంటున్నామని, రూ. 22 కోట్లు ఇస్తే ఆ వాటాను ఇచ్చేస్తామని సెల్వకుమార్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు. అందుకు తగ్గట్లుగానే నకిలీ పేపర్లను సృష్టించారు. ఇది నిజమేనని నమ్మిన సెల్వకుమార్ వారికి పలు దఫాల్లో రూ. 6 కోట్ల 10 లక్షల వరకు చెల్లించాడు. ఈ డీల్‌లో దుబాయ్‌కి చెందిన ఓ క్రికెట్ ఏజెంట్ మధ్యవర్తిగా కూడా వ్యవహరించాడని సెల్వకుమార్ ఆరోపించాడు. చివరకు తాను మోసపోయానని గ్రహించి డబ్బులు తిరిగి చెల్లించమంటే బెదిరింపులకు దిగుతున్నారని, గత్యంతరం లేకనే తాను పోలీసులను ఆశ్రయించానని సెల్వకుమార్ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. మరోవైపు ఎఫ్ఐఆర్‌లో తన పేరును చేర్చడంపై రాబిన్ బిస్ట్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ మోసానికి తనకు ఎలాంటి సంబంధం లేదని, నిందితులను సెల్వకుమార్‌కు పరిచయం చేసిన మాట వాస్తవమని, కానీ ఈ డీల్ గురించి తనకు ఏం తెలియదన్నాడు. పోలీసుల విచారణకు సహకరిస్తానని చెప్పాడు. ప్రస్తుతం ఈ వ్యవహారం కోర్టుకు చేరగా..పలువురు అరెస్ట్ అయినట్లు తెలుస్తోంది. ఈ ఉదంతం నేపథ్యంలో టీఎన్‌పీఎల్‌పై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆటగాడి ప్రమేయంపై అనేక వార్తలు ప్రచారం అవుతున్నాయి. ఐపీఎల్‌లో రాబిన్ బిస్ట్.. ఢిల్లీ డేర్‌డెవిల్స్‌కు ఆడాడు. దేశవాళీ క్రికెట్‌లో 100కి పైగా ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడటంతో పాటు భారత్-ఏ జట్టుకు కూడా ప్రాతినిధ్యం వహించాడు. రాబిన్ బిస్ట్‌పై పోలీస్ కేసు పెట్టిన సెలం స్పార్టాన్స్ టీమ్ ఓనరే.. టీఎన్‌పీఎల్ 2024 వేలంలో అతన్ని తిరిగి కోనుగోలు చేయడం గమనార్హం.

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com